VISALAANDHRA VIJAYAWADA Phone No 316

4 పేజీలు 6 పయిసలు రిజిష్టరు నెం 193

విశాలాంధ్ర

నంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 20 1959 • సోమవారం [సంచిక 11

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras 4, Bangalore 3, New Delhi 1
RECHLAB'S Iris INK

సంకీర్ణ మంత్రివర్గాలకవకాశమిచ్చే ప్రజాస్వామ్య పద్ధతి

అవసరమని సింహళ ప్రధాని-

కొలంబో, ఏప్రిల్ 19

పార్టీల ప్రాతిపదికపై నడిచే బ్రిటిష్ పార్లమెంటుకి ప్రజాస్వామ్యం అనియాదేశాల పరిస్థితులకు తగదని, అన్ని పార్టీలూ కలిసి సంకీర్ణ మంత్రివర్గాలేర్పరచేపద్ధతి మంచిదని సింహళ ప్రధాని బండారునాయకే ఇక్కడ ఒక సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

టిబెటన్‌లలో ఏవర్గంవారినుద్దేశించిఈ సానుభూతి ప్రకటనలు?

కొత్త సంస్కరణలను కోరుతూన్న వర్గాలపట్లనా, లేక అభివృద్ధి నిరోధకుల పట్లనా?

టిబెట్ సమస్యపై దుమారం రేపుతూన్న వారికి చౌ ఎన్ లై సూటిప్రశ్న

పెకింగ్, ఏప్రిల్ 18

"విదేశాల్లో కొంతమంది, టిబెటన్లపట్ల ఎంతో సానుభూతిని ప్రకటిస్తున్నారు. అయితే, ఈ సానుభూతి టిబెటన్‌లలో ఏ వర్గంవారి పట్లనో వారు స్పష్టంచేయడం లేదు" అని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేడు పెకింగ్‌లో ప్రారంభమయిన జాతీయ సభ (పార్లమెంట్) సమావేశంలో నివేదికను సమర్పిస్తూ అన్నారు.

కొత్త సంస్కరణలను కాంక్షిస్తూ ఆందోళనను ప్రకటిస్తున్న గ్రామీణవర్గమూ, తదితర అభ్యుదయ కాముకులపట్లనా? ఎటు చలంగా తుంటే అటు మొగ్గగల మధ్యే మార్గ స్థులపట్లనా? లేక అల్పాల్పసంఖ్యాకులుగా మాత్రమేఉన్న అభివృద్ధి నిరోధక వర్గంకాని పట్లనా? ఎవరిపట్ల ఈ సానుభూతి? అని చౌ ఎన్ లై ప్రశ్నించారు.

పవిత్రయత్నాలైన మిత్రులందరూ అంటే - తమ దేశంలో శాంతియుత సహజీవన సందేశాలను అనుసరించే జరుపుకోగల పట్టుకల గలవారూ, చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కలిగించరోయని అని ప్రజ్ఞా చేసినవారూ-టిబెటన్లలో అల్పాల్ప సంఖ్యాకులైన వారికీ, తిక్కిన అల్పాధిక సంఖ్యాకులూ మధ్యగల స్పష్టమైన వ్యత్యాసాన్ని మన్నించాలని ఆశిస్తున్నాను" అని చౌ అన్నారు

టిబెటన్ తిరుగుబాటుకు అనుచరులుగా చైనాప్రభుత్వం గొప్పవిజయం సాధించిందని చౌ-ఎన్-లై తన నివేదికలో తెలిపారు.

దలైలామా స్వదేశాన్ని విడిచి భారతదేశానికి పోవడం తిరుగుబాటుదారుల ఒత్తిడి మూలకంగానే జరిగిందనీ, ఆయన వారి ఒత్తిడినుండి విముక్తులయి మాతృదేశానికి తిరిగి చేరుకోగలరనే మేం మంచి ఆశిస్తున్నామనీ ఆయన అన్నారు.

అణ్వస్త్రాలను నిషేధించాలి

తన జన్మదిన సందేశంలో చార్లీ చాప్లిన్ విజ్ఞప్తి

లండన్, ఏప్రిల్ 18

ప్రపంచ ప్రఖ్యాత సినీనటుడు చార్లీ చాప్లిన్ తన 70 వ జన్మదినోత్సవ సందర్భంలో ఒక సందేశమిస్తూ అణు ఆయుధాలను నిషేధించాలని కోరారు.

అణు, హైడ్రోజన్ బాంబులు మానవజాతిని సర్వనాశనం చేయడానికి ముందుగానే తమం జాతిని నిషేధించాలని ఆయనన్నారు. ప్రపంచంలో సుస్థిరశాంతి ఏర్పడాలి. విశాల మనస్కులన్నింటికీ సంప్రతింపుల ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలి అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు

ఇరాక్ తిరుగుబాటుదార్లు

తిరిగి సాయుధ లవుతున్నారట

కైరో, ఏప్రిల్ 18

ఇరాక్ తిరుగుబాటులో పాల్గొన్న పేషూర్ తెగలవారు ఇరాక్ నుండి పారిపోయి వెళ్ళి అరబ్ రిపబ్లిక్ సరిహద్దు కర్దిన చేరారు. పోలీసుటోయానియాక్ నుండి సాయుధులైన కొన్ని జాతీయులు ఇరాక్ వచ్చారనీ, అందుచేత పేషూర్ తెగవారు తిరిగి ఆయుధాలు చేతబుచ్చుకొని ఇరాక్ పై కెళ్లనున్నారనీ తెలుస్తోంది.

ఇరాక్‌లో కమ్యూనిస్టు అధికత్వాన్ని నామ రూపాలు లేకుండా చేయడానికి నిశ్చయించుకున్నట్లుగా ఈ తెగల వారు తమ చెప్పినట్లు ఇక్కడివారు అంటున్నారు.

పాకిస్తాన్ స్నేహ విరుద్ధ చర్య

విమానం కూల్చివేతపై పండిత పంత్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

కాశ్మీరుపై ఇటీవలి పాకిస్తాన్ వారు భారతీయ విమానాన్ని కూల్చివేయడం "పూర్తిగా స్నేహ విరుద్ధమైన చర్య" అని కేంద్ర సహాయ మంత్రి పండిత పంత్ నేడిక్కడ మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

సరిహద్దు రక్షణ చర్యలను తీసుకోవడం అవసరమని పాకిస్తాన్ చర్య మనకు బోధించుకున్నదనికూడా ఆయన అన్నారు.

తన పొరుగుదేశాలకట్ల భారతదేశానికి ఎలాంటి దురుద్దేశ్యం లేనప్పటికీ, శాంతియుత సహజీవనానికి సంబంధించిన సందర్భాలు ఇచ్చినంగా అవుల జరుపుకున్నప్పటికీ, పొరుగుదేశమైన పాకిస్తాన్ తన రక్షణకై భారత వ్యతిరేక విధానాన్ని అనుసరించడం చాల విచిత్రంగా వున్నదని పండితపంత్ అన్నారు.

పాకిస్తాన్‌లో మిలిటరి నియంతృత్వం ఏర్పడటం చాల దురదృష్టకరమైన విషయం. అలాంటి సమయంలో ఆయన కుండా భారతీయులంతా తమ జాగ్రత్తలు తీసుకోవాలని పండిత పంత్ హెచ్చరిక చేశారు.

భారత - చైనా దేశాల స్నేహానికి విఘాతం కలిగించే పన్నాగం

సామ్రాజ్యవాదుల కుట్రలను గురించి లక్నో సభలో ఏ. కె. గోపాలన్ హెచ్చరిక

లక్నో, ఏప్రిల్ 18

భారత - చైనా దేశాల మధ్యగల అత్యంత సన్నిహితమైన స్నేహ సంబంధాలను చూచి సామ్రాజ్యవాదులు వోర్వలేక, వాటిపై దెబ్బతీయడానికి టిబెట్ సంఘటనలను సాకుగా తీసుకొంటున్నారని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ హెచ్చరిక చేశారు

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలన్ టిబెట్ సమస్యను గురించి ప్రస్తావించారు.

భారతదేశానికి ఏదో పెద్దప్రమాదం ఏర్పడినట్లు టిబెట్‌లో జరుగుతున్న ఘటనలపై మన దృష్టిని మరల్చడానికి పత్రికా జ్యాలలు సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. టిబెట్‌లోని సంఘటనలను కుట్ర కనుపిస్తున్నా ఉపయోగపడాలి.

అన్నింటి కంటే ప్రధానంగా ప్రజాస్వామ్యాభివృద్ధి గాంచుతున్న చైనా దేశాన్ని సామ్రాజ్యవాదులు వోర్వలేక పోతున్నారు. అలాగే భారత-చైనా దేశాలమధ్యగల అత్యంత సన్నిహితమైన స్నేహ సంబంధాలను చూసి కూడా వారు వోర్వలేకపోతున్నారు. మన మిత్రత్వానికి గండికొట్టడానికి ఎత్తుకు అతకాశం దొరకకుండా అని వారు వేయికండ్లతో చేచివున్నారు. శాంతికీ, సంస్కృతి సూత్రాలకూ వ్యతిరేకమైనవి రంతోభారత-చైనాల మిత్రత్వాన్ని చెడగొట్టడానికి రహస్యంగా తన్నాగాలు పన్నుతున్నారు. ఇందుకు టిబెట్‌ను సాకుగా తీసుకొంటున్నారు టిబెట్ చైనాలోని ఒక భాగం. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం అంగీకరించి వున్నది. చైనా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోవడానికి ఇతరులకు లేదు. అందుకనుగ ప్రాచీనకాలాన్నుండి మనకు చైనాతో గలమిత్రత్వానికి భంగం కలగకుండా ఎలాంటి చర్యకూడా మనం తీసుకోవడం లేదు.

అసలు యిప్పుడు టిబెట్‌లో జరుగుతున్న దేమిటి? కొన్నకమిక తిరుగుబాటు వ్యవస్థహా, ఆర్థికవిధానానికి సూచన కక్షులకూ మధ్య సంఘర్షణ జరుగుతోంది. ఈ రోజుల్లోకూడా సంస్కరణకు, అభ్యుదయానికి సంబంధించిన భావాలు టిబెట్‌లో వ్యాపించకుండ పడం అర్థంలేనివిషయం

శ్రీ గోపాలన్ తన ప్రసంగంలో సహకార వ్యవసాయాన్ని గురించి ప్రస్తావించి, భూసంస్కరణలు వ్యవసాయం అనుకూలించేటట్లు దేశవ్యాప్తంగా శక్తివంతమైన ఉద్యమాన్ని ప్రారంభించవలసిన కార్యక్రమ కమ్యూనిస్టుపార్టీపై గలదన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

ఇందుకోసం దేశంలోని అభ్యుదయ శక్తులన్నింటినీ మనం విశ్వవిశాల వలసి వుంది. ఆందోళనలో పాల్గొనవలసి వుంది. అన్ని పార్టీలను, సంస్థలను మనం అభ్యర్థిస్తున్నాం కలసివుండి.

అయితే ప్రభుత్వం కంటే భూమి అనే పాలిసిలో తీసుకొని రావడానికి ప్రయత్నించడం పోవడం అత్యంత శోచనీయంగా వుంది. పైపెచ్చు ప్రభుత్వం భూములనుండి సాగుదారులను అక్కడక్కడ తొలగించడం జరుగుతోంది.

ప్రభుత్వం స్థాపించదలచిన సేవా సహకార సంఘాలు ప్రముఖపాత్రను నిర్వహించవలసివస్తే, అందులకు వారికి సంబంధించిన సమస్యలకు జాగ్రత్తగా పరిశీలించవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులను ఆయన కోరారు. ఎక్కడ వీలైతే అక్కడ వారిని స్థాపించేందుకు కమ్యూనిస్టు పార్టీ చొరవతీసుకొని పనిచేయాలన్నారు. అని ప్రజాతంత్ర పద్ధతుల్లో నిర్వహించ బడేటట్లు తన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆయనన్నారు. స్వార్థపర వర్గాలు వారిని తమకోసం ఉపయోగించుకోకుండా గ్రామసీమల్లో అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.

దలైలామాకు పూర్తి స్వేచ్ఛనివ్వాలట

అశోకమెహతా కోర్కె

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

టిబెట్ ప్రజల స్వాతంత్ర్యపోరాటం వాయువులుగా భారత దేశంలో దలైలామా వ్యవహరించడానికి అవకాశం పూర్తిస్వేచ్ఛను భారత ప్రభుత్వం యివ్వాలని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా నేడిక్కడ అన్నారు.

ఇక్కడొక బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ, టిబెట్ స్వాతంత్ర్య పోరాటాన్ని గౌరవంగా పాటించడానికి దలైలామా ఇండియాకు వచ్చారన్నారు.

టిబెట్ మాజీ ప్రధాని లంబాంగ్యాతో తాను గతేడ సంభాషణలను గురించి కూడా శ్రీ అశోక మెహతా వెల్లడించారు.

టిబెట్ యువకులు భారతదేశంలో తమకు రాజకీయ ఆశ్రయం కల్పించవలసిన కోరారనీ, తమదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకోవడానికి అక్కడ పుండాలను కొంటున్నారని ఆయన తనతో చెప్పినట్లు మెహతా తెలిపారు.

"అలంకార్" థియేటర్

విజయవాడలో కొత్త సినీమా హాలు ప్రారంభోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 19

ప్రముఖ న్యాయవాదులు శ్రీ పట్టుకపాపయ్యగారికి విజయవాడ గాంధీనగరంలో నూతనంగా నిర్మితమైన "అలంకార్" సినిమా థియేటర్ ప్రారంభోత్సవం నేడిక్కడ అత్యంతవైభవంగా జరిగింది. ప్రారంభోత్సవానికి ప్రముఖ్యతనినిచ్చిన ప్రముఖులు శ్రీ బి. ఎస్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు. మంత్రి కొత్త ఆంధ్ర నిర్మాణ శ్రీ అంబటి థియేటర్ కాండిలా రిబ్బన్‌ను కత్తిరించి ప్రారంభోత్సవం జరిపారు

ప్రేక్షకులు సౌకర్యంగా ఎయిర్ కండిషన్ ఏర్పాట్లు ఏర్పాటు చేసి అలంకార్ థియేటర్ ప్రత్యేకత.

థియేటర్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ బి ఎస్. రెడ్డిగారు మాట్లాడుతూ, సైన్సుకాదు మీరు కోరుకుంటిలే అభ్యుదయ అధునిక పోకడలలో, ఎయిర్ కండిషన్ థియేటర్ ఆంధ్రప్రదేశ్‌లో ఇదొక్కటే అన్నారు ఇంత చక్కటి అలంకరించినందుకు శ్రీ పాపయ్యగారిని అభినందించారు. ఒకవిధంగా పాపయ్యగారు తీసుకున్నట్లు ఒకవిధంగా దేవుడు అయినాలు ప్రముఖపాత్ర వహించారనీ, ఉదాహరణ పురాణ కాలక్షేపం, వేద పఠనం, తదితర కార్యక్రమాలు దేశాలయాలు అట్టహాసంగా తుండేవని, కాలక్రమేణా ఈ సంస్కరణ అంతరించిపోవడంవల్ల దేశాలయాలు కేవలం పూజా పునస్కారాలకే పరిమితమైపోయాయని ఆయన చెప్పారు.

కాలగర్భంలో అనేక మార్పులు జరిగాయనీ, కేవలం సినిమాలు ప్రజల వినోదానికేకాకుండా విద్యాభివృద్ధికి కూడా దోహదం చేస్తున్నాయనీ, తుదకు యింకా బ్యాక్‌గ్రౌండ్ ప్రాంతానికి చైనా అని శ్రీ బి ఎస్ రెడ్డిగారు మాట్లాడారు.

అంతకుముందు శ్రీ గడి అంజిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి దక్షిణ థియేటర్‌ను నిర్మించినందుకు శ్రీ పాపయ్యగారిని అభినందిస్తూ, శ్రీ పాపయ్యగారు ఇట్టి థియేటర్లను ఆంధ్రదేశంలో మరి యితరచోట్ల కూడా నెలకొల్పవలసిన అవసరాన్ని తెలియచేశారు.

కార్యక్రమం విజయవాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ పంధ్యాల దక్షిణామూర్తి, "విశాలాంధ్ర" సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాఘవేంద్రరావుగారలు ప్రసంగిస్తూ [illegible] థియేటర్‌ను నిర్మించినందుకు శ్రీ పాపయ్యగారిని కొనియాడారు.

ప్రారంభోత్సవానికి ముందు గ్రామం నుండి అశేష సంఖ్యలో ప్రజలు, పెద్దలు, పిల్లలు, రకరకాలుగా, ఆంధ్రదేశంలోని ఎన్నో పిట్టల్లు, [illegible] ప్రముఖులు విద్వాంసులు అతిథులందరికీ శ్రీ పాపయ్యగారి తరఫున కళకుమార్ ఫోక్స్ మేనేజింగ్ పార్టనర్స్ శ్రీయుతులు శ్రీనివాసరావు, చంద్రశేఖరరావు, విష్ణుకాళ్ళగారలు స్వాగతమిచ్చారు ఆహ్వానితులందరికీ చల్లని పానీయాలందించారు

తర్వాత శ్రీ పాపయ్యగారి తరఫున శ్రీ కాట్రగడ్డ సరపయ్యగారు ఆహ్వానితులకు, ఉపన్యాసకులకు, థియేటర్ నిర్మాణంలో తోడ్పడిన వివిధశాఖలకు చెందిన పనివారికీ, థియేటర్ డిజైను తయారుచేసి, నిర్మించిన ఫ్రాంక్ జోసెఫ్ గారికి అభినందనలు తెలిపారు

హైదరాబాద్, ఏప్రిల్ 18

క్రీడా సంస్థలకు విరాళాలు సమకూర్చుకుంటే మీకోసం యిచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తుంది. క్రీడా సంస్థలు ఇట్టి మీకోసం యిచ్చే తరువాత యిచ్చేటటువంటి ప్రభుత్వానికి లిస్టులు పంపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి. (వి. వి.)

సోషలిస్టునిర్మాణంలో చైనా పురోగతి

చైనా జాతీయ సభ ద్వితీయ సమావేశంలో ప్రధాని చౌ-ఎన్-లై

పెకింగ్, ఏప్రిల్ 18

గత కొలది సంవత్సరాలుగా సోషలిస్టు నిర్మాణంలో పరమైనా ఉజ్వల విజయాలను సాధించిందని ప్రధాని చౌ-ఎన్-లై నేడిక్కడ అన్నారు.

చైనా జాతీయసభ (పార్లమెంటు) ద్వితీయ సమావేశంలో ప్రభుత్వ కార్యకలాపాలను గురించి మాట్లాడుతూ, పోయిన సంవత్సరం కమ్యూనిజానికి పురోగమించడంలో ఉత్తమ నిర్మాణాత్మకమైనదని ప్రజాకమ్యూనులేనని అన్నారు.

ప్రభుత్వ ప్రణాళిక దశలో సోవియట్ అతిముఖ్యమైన ఆర్థిక సహాయం చేసింది అన్నారు. ఇందులో 166 భారీ ప్రాజెక్టుల ఉన్నాయనీ పారిశ్రామిక అభివృద్ధిలో గణనీయమైన విజయాలు సాధించడానికి ఇవి ఎంతో తోడ్పడ్డాయనీ అన్నారు.

జాతీయ పునర్నిర్మాణంలో మరి విజయం సాధించే మార్గంలో ప్రపంచంలోని ఏదిక్కు, చైనాను అడ్డగించలేదని అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ సంవత్సరంలోనే చైనా జాతీయాదాయ విధానంలో ఒక బ్రహ్మాండమైన, సర్వతోముఖమైన మార్పు (1958)లో సాధించబడిందన్నారు.

"1952తో పోల్చితే పారిశ్రామిక, వ్యవసాయక ఉత్పత్తి మూడవ 65 శాతంలు పెరిగింది. దుక్కి ఇనుము, ఉక్కు, బొగ్గు పట్టింపు పైగా అయినాయి. ఆహార పదార్థాల ఉత్పత్తి కూడా పట్టింపు అయింది ప్రభుత్వ బడ్జెట్ల ద్వారా కీలక యంత్రాగారాల నిర్మాణంలో 1957 కంటే మూడవ 70 శాతంలు ఎక్కువ పెట్టుబడి పెట్టాము.

అఖిల భారత సమ్మెలో యువకుల సమావేశం ఏప్రిల్ 24 న హైదరాబాదులో దైవ ధర్మశాల (హనుమాన్ ఫ్రేజ్)లో ఎరుగుకుంది. సమావేశానికి కన్వీనర్ శ్రీ ఎస్. శేఖరం.

కృశ్చేవ్ 65 వ జన్మదినోత్సవం

చైనా నాయకుల శుభాకాంక్షలు

మాస్కో, ఏప్రిల్ 18

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ 65 వ జన్మదినోత్సవ సందర్భంలో నిన్న ఆయనకు చైనా మహా నాయకులైన మావో, లీషావ్ చీ, ప్రధాని చౌ ఎన్ లై గార్లు సభాభాంతలను అందజేస్తూ సందేశాలను పంపించారు.

"పెట్టుబడిదారీ విధానంలో శాంతియుతపోటీలో విజయం వైపుకు" అనుకిలతో కృశ్చేవ్ ప్రసంగాలను, పత్రికా ఇంటర్వ్యూలను కలిపి ఒక సంపుటిగా ఆయనజన్మదిన సందర్భంలో ప్రచురించామనిటాస్ ప్రకటించింది.

దలైలామా మానవాతీతుడట!

లేహ్‌పూర్, ఏప్రిల్ 17

దలైలామా మానవాతీతుడు గాబట్టి చైనా సైనికులకు పట్టుబడకుండా లామాయిండి తప్పించుకొని భారతదేశానికి చేరగలిగారని టిబెట్టు మాజీ ప్రధాని లంబాంగ్యా నేడిక్కడన్నారు.

బుద్ధాంగ్యా చాలకాలంగా కాలింపాంగ్‌లో తలదాచుకొంటూ ఇప్పటి దలైలామాను కలుసుకోవడానికని లేహ్‌పూర్ వెడుతున్నాడు.

సింధునదీ జలాల పంపకం

భారత-పాకిస్తాన్లమధ్య ఒప్పందం

వాషింగ్టన్, ఏప్రిల్ 18

సింధునది జలాల పంపకం గురించి గత సంవత్సరం మార్చి 31 వ తేదీ కరకు భారత-పాకిస్తాన్ మధ్య ఒక ఒప్పందం కుదిరిందనీ, ఈ ఒప్పందంపై ఉభయ దేశాలవారు సంతకాలు పెట్టారనీ ప్రపంచ బ్యాంకు నేడు ప్రకటించింది.

1952 నుండి యీ వివాదాన్ని ప్రపంచ బ్యాంకు పరిశీలిస్తూ ఉంది. అందుకే ఇప్పుడు జరిగిన ఒప్పందం వివరాలను ప్రపంచ బ్యాంకు ప్రకటించలేదు.

టిబెట్టుతో భారతదేశ వ్యాపారం తిరిగి ప్రారంభం

రాకపోకలపై ఆంక్షల సడలింపు

కాలింపాంగ్, ఏప్రిల్ 16

కొద్దిపాటి ఒక నెల తరువాత భారతదేశానికీ టిబెట్‌కీ మధ్య సరుకుల వ్యాపారం ప్రారంభమైంది. నిన్నటి రోజున కంగ్టోక్ నుండి అనేక కంచరగాడిదలపై సరుకులు ఫారిపరకూ కొన్ని గ్రామాలకు, పట్టణాలకు పంపించబడినాయి.

వనస్పతి నూనె, అవనూనె, కిరోసిన్, సిగరెట్లు, పంచదార వగైరాలు రవాణా చేయబడినాయి. కొన్ని గాడిదలపై ఆహారధాన్యాలు కూడా రవాణా చేయబడినాయి. ఆహార ధాన్యాల ఎగుమతికి పరిమితులు వుండాలి.

అలాగే టిబెట్ నుండి పర్వత ప్రాంతాలద్వారా ఉన్ని వగైరాలతో అనేక కంచర గాడిదలు భారతీయ ప్రాంతానికి రావడం ప్రారంభించాయి.

టిబెట్‌కు భారతదేశానికి శుద్ధ్య సరుకులను రాజతరకు దేశకేసేది కంచర గాడిదలద్వారానే. ఫారిపర్వ కంచర గాడిదలను తోలేవారు "ఎడ్స్ ఆఫ్ ఇండియా" విభాగంలో మాట్లాడుతూ, ఇటీవల వ్యాపారం స్తంభించిన తరువాత ఇరువైపులా ఉపయోగపడాలి.

అమెరికా కొత్త విదేశాంగ మంత్రిగా హెర్టర్ నియామకం

అగస్టా (జార్జియా), ఏప్రిల్ 18

జాన్ ఫాస్టర్ డల్లెస్ స్థానే అమెరికా విదేశాంగ మంత్రిగా క్రిస్టియన్ హెర్టర్‌ను నియమిస్తూ అధ్యక్షుడు ఐసెన్ హోవర్ నేడు ప్రకటించారు.

ఈ పదవిని నిర్వహించడానికి తనకు ఆరోగ్యం హెర్టర్‌కు ఉందో లేదో ముందుగా పరీక్ష చేయించారు. పరీక్షా ఫలితాలు యింకా తెలియకపోయినప్పటికీ వైద్యపరీక్షా ఫలితాలు సంతృప్తికరంగానే ఉన్నట్టు అధ్యక్షుని కార్యదర్శి హాగర్టీ చెప్పారు

హెర్టర్ అనేక సంవత్సరాలపాటు పనుము సిద్ధులకు రాష్ట్రపతుడ్డారట

దక్షిణ కరోలినా తోటలో గల తన విశ్రాంతి గృహంనుండి హెర్టర్ ప్రత్యేక హెలికాప్టర్‌లో అధ్యక్షుని విశ్రాంతి భవనానికి వచ్చారు.

ఏప్రిల్ 29వ తేదీన పారిస్‌లో జరుగబోవు విదేశాంగ మంత్రుల సమావేశానికి హెర్టర్ హాజరు అవుతారు.

ఢిల్లీలో అఖిలభారత చిత్రకళా ప్రదర్శనను కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ప్రారంభించారు.

ద్రాక్ష - తమలపాకు పరిశోధన కేంద్రం

హైదరాబాద్, ఏప్రిల్ 18

కడపజిల్లా పుటుమూరులో ద్రాక్ష - తమలపాకు పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అయిదేళ్లలో ఒక లక్ష 6 వేలు అవుతాయి. (వి. వి.)

వికారి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రమాసం
చైత్ర శుద్ధ ద్వాదశి సా. 5-3
పుబ్బ ఉ. 10-31

విశాలాంధ్ర
సోమవారం 20-4-1959

కరువు నివారణ బాధ్యత

అనంతపురం జిల్లాలో కరువు తీవ్ర రూపం దాల్చుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. నాలుగు తాలూకాల్లో పూర్తిగానూ, రెండు తాలూకాల్లో ఎక్కువ భాగానికి కరువు వ్యాపించింది. వర్షాభావంవలన, తెగుళ్ళవలన ప్రధాన పంటలన్నీ దెబ్బతిన్నాయి. 'రైతులకే తిండిగింజల కొరత ఏర్పడింది. వేలకొలదీ వ్యవసాయకార్మిక కుటుంబాలు వలసపోతున్నాయి. ఇందుకు తోడు అనేక ప్రాంతాల్లో మంచినీళ్ళ కొరత ఏర్పడి, ప్రజలు ఆకలి దప్పులకు గురవుతున్నారు. మేత లేక పశువులు చచ్చిపోతున్నాయి. ఒక నాలుగు గ్రామాల్లో నే 750 పశువులు చచ్చిపోయాయంటే యీ సష్టం ఎంతగా వున్నదో విదితమే.

కాని ఇటువంటి దారుణ పరిస్థితుల్లో సహితం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కదిలి సహాయం చేయకపోవడం విచారకరం. ఈ పరిస్థితి ప్రభుత్వ దృష్టికి అనేక సందర్భాల్లో వచ్చినా ఫలితం బహుస్వల్పం.

కరువు పరిస్థితులను గురించి కమ్యూనిస్టు పార్టీ చాలా కాలంగా ఆందోళన చేసింది. చేలకొలదీ రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్న ప్రదర్శనలను, యాత్రలను ఉద్యోగుల వద్దకు రైతుసంఘాలు నడిపాయి. రైతునాయకులు రెవిన్యూ మంత్రి సిద్దారెడ్డి రాయలసీమ కలెక్టర్ కరువు పరిస్థితులను వివరిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. నివారణ చర్యలు సహితం అయన సూచించారట. గవర్నరు పర్యటన చేసిన సందర్భంలో స్వయంగా కరువు పరిస్థితులను గురించి తెలుసుకున్నారు. కరువు పరిస్థితులను వివరిస్తూ జిల్లా కాంగ్రెసు కమిటీ కూడా ఒక తీర్మానం చేసింది. ఇన్ని జరిగినా ప్రభుత్వం మాత్రం తగిన విధంగా కదలకపోవడం క్షంతవ్యంగాదు.

కొద్ది చోట్ల మాత్రమే ప్రభుత్వం మొక్కుబడిగా కరువుపనులు ప్రారంభించింది. కొద్దిమందికి అప్పులు యిచ్చింది. కరువు ప్రాంతపు ప్రజలు ఎదుర్కొంటున్న యిబ్బందులను యీ సడుపాయాలు ఏమాత్రం తీర్చలేవు. శిస్తు రెమిషన్ గురించి ప్రభుత్వం యింతవరకూ నిర్ణయం తీసుకోలేదనీ, మామూలు ప్రకారం శిస్తు వసూలు చేయడానికి పత్రికి జరుగుతున్నదనీ తెలుస్తోంది.

కరువు పనులు విస్తృతంగా ప్రారంభించడం, అప్పు పనూళ్ళను నిలిపివేసి కొత్తగా అవసరమైన అప్పులు యివ్వడం, రెమిషన్ ప్రకటించి శిస్తువసూళ్ళను యీ సంవత్సరానికి నిలిపివేయడం, చౌకధాన్యం డిపోలను విరివిగా ఏర్పరచడం తక్షణం ప్రభుత్వం చేపట్టవలసిన బాధ్యతలు. ప్రభుత్వం యిప్పటికైనా జాగు చేయక, తన బాధ్యతను విస్మరించక కరువుబాధిత ప్రాంతాల ప్రజలకు తగు నివారణ చేకూర్చుతుందని ఆశిస్తున్నాం.

భూస్వాముల తిరుగుబాటే టిబెట్ ఘటనలకు కారణం

1951 ఒప్పందాన్ని చైనా అతిక్రమించిందనే ఆరోపణ పూర్తిగా నిరాధారం

టిబెట్ చైనాల మధ్య జరిగిన ఒప్పందాన్ని చైనా కేంద్ర ప్రభుత్వం అతిక్రమించలేదనీ, తమ స్వార్థ ప్రయోజనాలకు భవిష్యత్తులో ఎక్కడ భంగం కలుగుతుందో అనే ఉద్దేశంతో అభివృద్ధి నిరోధక భూస్వాములైన మతాధిపతులు చేసిన తిరుగుబాటే టిబెట్ ఘటనలకు కారణమని శ్రీ రామదాస్ ఏప్రిల్ 19 వ తేదీ న్యూఏజ్ వార పత్రికలో వ్రాసిన వ్యాసంలో వివరించారు.

1951 లో టిబెట్‌తో చైనా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని, చైనా ఉల్లంఘించిందన్న ఆరోపణలు ఇటీవల పెద్దయెత్తున వినబడుతున్నాయి. నిజానిజాలను తెలుసుకోవాలంటే, 1951 ఒప్పందంలోని ముఖ్యాంశాలేవో ముందు గమనించాలి.

చైనాకుగల వివిధ జాతులలో టిబెట్ జాతి ఒకటి. వీరు గానీ, సువాంగ్, యూగేర్, మంగోలియన్, కొరియన్, యావు, తాయి మొదలైన జాతుల ప్రజలు కూడా చైనా భూఖండంలో ఉన్నారు.

చైనా ప్రజల్లో సుమారు 90 మంది హాన్ జాతికి చెందినవారైనప్పటికీ మిగతా పదిశాతం వైశాల్యపరంగా అధికభాగం కల్గిన జాతులకు చెందినవారు. ఈ మైనారిటీ జాతులవారు చైనాలోని వాయవ్య, నైరుతి, తూర్పు దిశలలో నివసిస్తున్నారు.

టిబెట్టు జాతివారు శతాబ్దాలతరబడి చైనాలోపల అంతర్భాగంగా వుంటూ వచ్చారు. అయితే గత శతాబ్దంలో చైనాతోపాటు టిబెట్టులోకి కూడా సామ్రాజ్యవాద శక్తులు చొచ్చుకు వచ్చాయి. వీరు అనేక మోసాలు, తంత్రాలు పాల్గొని వివిధ జాతులమధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టజూశారు.

కొమింటాంగ్ పరిపాలన క్రింద టిబెట్టు ప్రజలు నానాబాధలు అనుభవించారు. చైనా ప్రజలమధ్య తగాదాలను, ద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా కొమింటాంగ్ ప్రభుత్వం తన అధికారాన్ని నిలబెట్టుకున్నది.

ప్రజారిపబ్లిక్ అవతరణ

1949 లో చైనా ప్రజారిపబ్లిక్ అవతరించింది. చైనాలోని వివిధ జాతులమధ్య సమానత్వాన్ని ప్రకటించింది. పరస్పర సహకార ప్రాతిపదికపై వివిధ జాతులవారూ తమ విధ్యుక్త దృఢతరం చేసుకుని సామ్రాజ్యవాదాన్ని, దాని అనుయాయులను ఎదుర్కోవాలని స్పష్టంచేసింది.

చైనా జేతృత్వ జాతులలో కూడిన ఒక పెద్దకుటుంబంలాంటిది. ఇందులో మైనారిటీ జాతులు నివసించే ప్రాంతాలలో అజాతులకు ప్రాంతీయ స్వపరిపాలనాధికారం ప్రకటించబడ్డది. వారి భాషలను కూడా అభివృద్ధి చేసుకోవచ్చు. వారి ఆచారాలను, మత విశ్వాసాలను, అలవాట్లను, అలవాటుపడుకోవచ్చు, లేక మార్చుకోవచ్చు. ఆ ప్రాంతాల ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సాయపడుతుంది. ఈ హక్కులను చైనాలోని మైనారిటీ జాతులన్నీ పూర్తిగా అనుభవిస్తున్నాయి.

చైనా రాజ్యాంగం ప్రకారం చేసుకొని చైనా, టిబెట్‌లో 1951 మే 23న ఒక ఒప్పందం చేసుకున్నది.

టిబెట్ చైనాలో అంతర్భాగం

ఆ ఒప్పందంలో మొదటిక్లాజు ఇది:

"టిబెట్ ప్రజలంతా ఏకమై సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులను టిబెట్ నుంచి పారదోలాలి. తద్వారా మాతృదేశమైన చైనాలో భాగంగా చైనా ప్రజా రిపబ్లిక్ అనే కుటుంబంలో సభ్యులుగా టిబెట్ ప్రజలు పురోగమించాలి."

ఈ ఒప్పందంపై పూర్తి అధికారాలు కలిగిన టిబెట్, చైనా ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్ని భారతప్రభుత్వం గుర్తించింది. 1954 ఏప్రిల్ 29 న పెకింగులో చైనాలో భారతదేశం చేసుకున్న ఒక వర్తక ఒడంబడికలో ఈ క్రిందివిధంగా ఉంది:

"చైనాలోని టిబెట్ ప్రాంతంలో ఇండియా వర్తక, సాంస్కృతిక సంబంధాలను విరివిగా ఏర్పరచడం తక్షణం ప్రభుత్వం చేపట్టవలసిన బాధ్యతలు. ప్రభుత్వం యిప్పటికైనా జాగు చేయక, తన బాధ్యతను విస్మరించక కరువుబాధిత ప్రాంతాల ప్రజలకు తగు నివారణ చేకూర్చుతుందని ఆశిస్తున్నాం.

ధాలను పెంపొందించుకోవాలని ఆశిస్తున్నది."

అంతకుముందు టిబెట్‌లో భారత ప్రభుత్వం ఏవైనా కొన్ని ప్రత్యేక హక్కులు, ఏకాధిపత్యాలు చైనా అనుభవిస్తూ ఉంటే, ఈ ఒప్పందంతో అవి వదలుకొనినట్లయితే, భారత చైనా ప్రతినిధుల పరస్పరం అందజేసుకున్న పత్రాలలో స్పష్టం చేయబడ్డది.

టిబెట్‌లోని రాజకీయ వ్యవస్థను గాని, లామాల హోదాలుగాని తాము మార్చదలచలేదని చైనా కేంద్రప్రభుత్వం ప్రకటించింది. మత స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం గౌరవించేదానికే ఉద్దేశంతోనే కేంద్రప్రభుత్వం యింతగా ఓర్పు ప్రదర్శించింది.

కేంద్ర ప్రభుత్వం సంస్కరణల విషయంలో తొందర పెట్టటంలేదని టిబెట్‌లోని భూస్వాములకు తెలుసు. అయితే టిబెట్‌లో భూస్వామ్యవర్గాలు ఎంతకు తిరుగుబాటు చేశారో ప్రశ్న ఏర్పడుతుంది. వారు తమ భవిష్యత్తును గురించి భయపడ్డారు. చైనా ప్రజలలో జెల్లివిరుస్తున్న ఉత్సాహం టిబెట్‌కు కూడా ఈ రోజులలోనే చైనా వ్యాపిస్తుందనీ, తాము ఇంతకాలంగా అనుభవిస్తున్న విపరీతమైన హక్కులు, అధికారాలు అంతరిస్తాయని భయపడ్డారు అందుచేతనే తిరుగుబాటును లేవదీశారు.

భూస్వాముల దోపిడీ

టిబెట్టులో భూస్వాముల దోపిడీ ఎంత హెచ్చుగా ఉన్నదో, సామాన్య టిబెట్ ప్రజలలో అధిక సంఖ్యాకులు, మొత్తం జనాభా 10 లక్షలలోను 8 లక్షలకుంది, వీరికి పొలాల్లోను, పశ్చిక బయళ్ళలోనో పనిచేసే అష్టి బానిసలు.

టిబెట్‌లోని భూస్వాములు ప్రస్తుత వ్యవస్థలో ఎంత చిన్న మార్పునైనా ఒప్పుకోరు. తమ హక్కులకు ఏమాత్రం భంగం రాకూడదని వారి కోర్కె.

ఈ విషయంలోకూడా కేంద్ర ప్రభుత్వం చాలా ఉదారంగా ప్రవర్తించింది. 1951 ఒప్పందంలో సంస్కరణలకు సంబంధించిన అంశాలు అమలు జరుగుతాయేమోనని 1956 వరకు వేచి చూసింది. అవి అమలు జరగలేదు. అయినా తొందరపడలేదు. 1962 వరకు, అనగా చైనా ద్వితీయ పంచవర్ష ప్రణాళికకాలం పూర్తయ్యేవరకు టిబెట్‌లో సంస్కరణలను ప్రవేశపెట్టబోమనికూడా ప్రకటించారు. చైనా ప్రజలుఓపైపునమహోన్నతంగా పురోగమిస్తుండగా, టిబెట్ ఈనాటికీ ఎంతో వెనుకబడి ఉన్నదని కేంద్ర ప్రభుత్వానికి తెలుసు అయినా టిబెట్‌లోని పైతరగతులకు చెందినవారి మనోభావాలను గౌరవించుదామనే ఉద్దేశంతోనే కేంద్రప్రభుత్వం యింతగా ఓర్పు ప్రదర్శించింది.

కేంద్ర ప్రభుత్వం సంస్కరణల విషయంలో తొందర పెట్టటంలేదని టిబెట్‌లోని భూస్వాములకు తెలుసు. అయితే టిబెట్‌లో భూస్వామ్యవర్గాలు ఎంతకు తిరుగుబాటు చేశారో ప్రశ్న ఏర్పడుతుంది. వారు తమ భవిష్యత్తును గురించి భయపడ్డారు. చైనా ప్రజలలో జెల్లివిరుస్తున్న ఉత్సాహం టిబెట్‌కు కూడా ఈ రోజులలోనే చైనా వ్యాపిస్తుందనీ, తాము ఇంతకాలంగా అనుభవిస్తున్న విపరీతమైన హక్కులు, అధికారాలు అంతరిస్తాయని భయపడ్డారు అందుచేతనే తిరుగుబాటును లేవదీశారు.

భూస్వాముల దోపిడీ

టిబెట్టులో భూస్వాముల దోపిడీ ఎంత హెచ్చుగా ఉన్నదో, సామాన్య ప్రజలు ఎంత నష్టపోతున్నారో ఈ క్రింది పద్యభాగం తెలియజేస్తుంది. ఈ పద్యభాగం టిబెటు మతబోధలో అంతర్భాగం.

"ధనవంతులో ధనికుడూ
గేటువద్ద దరిద్రుడూ
దేవుడే వారినలా
సృష్టించాడు
నీవిలా బతకండని
శాసించాడు"

టిబెటులో ఇటీవల పర్యటించిన ఒక బ్రిటిషు పత్రికావిలేఖరి అచ్చటి పాలకవ్యవస్థను ఇలా వర్ణించాడు:

"టిబెటులో పరుపోమఠాలలో పాటు పాలాలలోపనిచేసేఅర్థబానిసలు కూడా విశేషంగా ఉన్నారు. ఒక ఉన్నతాధిపతి వారితో ఇలా అన్నాడు: 'అర్థ బానిసలు లేందే లేదిగంఎలా సాగుతుంది. వారులేందే మేము బతకలేము'

"ప్రతి మఠానికీ తేర్పేరు చట్టాలు, వైవాహిక ఉన్నాయి. ఎక్కడికక్కడే ఒక ప్రత్యేకరాజ్యం.

"అర్థ బానిసలకు వేతనాలు లేవు. మఠానికి చెందిన భూమి తామే సాగు చేసుకుంటున్నందుకు ప్రతిఫలంగా మఠాధిపతులకు ధాన్యంలోను, కమతులలోను, ఇతర పంటలలోను అర్థబానిస కొంత భాగం ఇవ్వాలి. మఠానికి పంటచెయ్యక పల్లయిచేయాలి. మఠంలో వారికి పనిచేయాలి. మఠాధిపతి ఏదిచెబితే అదిచేయాలి. మఠానికి చెందిన ప్రతి ఉద్యోగికీ తమ గాడిదల మీద రవాణా ఏర్పాటుచేయాలి. అన్నిటికంటె ఇదిచాల బాధాకరమైన అంశం. గాడిదలు లేకపోతే, అర్థబానిసలే, ఆ ఉద్యోగులను మోసుకు వెళ్ళాలి. తేయాకువర్తకాల క్రింద టిబెట్‌లో భూస్వామ్య వ్యవస్థ ఎలా ఉందో, టిబెటులోకూడా నేటి వ్యవస్థ అలాగే ఉంది" అని బ్రిటిష్ పాత్రికేయుడు వివరించాడు.

మార్చి 10 ఘటనలు

ఈ పరిస్థితులలో మార్చి పదవ తేదీ ఘటనలు జరిగాయి. ఈ తేదీని తిరుగుబాటుదారులు మంచుగానే నిర్ణయించుకుని ఉంటారు. దలైలామాను చైనా కాపు నిర్బంధించబడుతున్నారని పుకారు లేవదీసి, పోతాలాప్రాసాదాన్ని తిరుగుబాటుదారులు చుట్టుముట్టారు.

ఈ తిరుగుబాటుదారులు వ్యాపించి నప్పటికీ గ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు, వారి పత్రికలు ఈ తిరుగుబాటుట్లు ఎంత ఆదుకున్నదీ ప్రపంచానికి తెలియజెప్పుతున్నాయి. ఇది భూస్వాముల తిరుగుబాటే కాని ప్రజల విప్లవమో, భారతీయులు సులభంగానే గ్రహించగలరు.

సేవా సహకార సంఘాలు స్థాపించాలన్న నిర్ణయానికి హర్షం

అయితే పాలకవర్గపార్టీ ఈ సంఘాలలో జోక్యం కలిగించు కోరాదని ప్రదేశ్ రైతు ప్రతినిధుల తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 18

సేవాసహకార సంఘాలను విరివిగా స్థాపించాలన్న జాతీయాభివృద్ధి సమితి నిర్ణయానికి హర్షం వెలిబుచ్చుతూ, సహకార సంఘాలు సక్రమంగా పనిచేయాలంటే, వీనిలో పాలకవర్గపార్టీ జోక్యం చేసుకోరాదని, సహకార చట్టాన్ని ప్రజాతంత్ర పద్ధతులలో సవరించాలని, ఇటీవల ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రైతుప్రతినిధుల సమావేశం తీర్మానించింది.

సేవా సహకార సంఘాలను విరివిగా స్థాపించాలనీ, సహకార వ్యవసాయాభివృద్ధిని క్రమంగా పెంపొందించాలనీ, జాతీయాభివృద్ధి సమితి చేసిన నిర్ణయము కూడా, పక్కా గ్రామాల్లో ఈ నిర్ణయాన్ని ఇచ్చిన వివరమైన స్వరూపమునకూడా ఈ సమావేశం తన హర్షాతిరేకమును వెలిబుచ్చుచున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుఘట్టానికి సహకార సంస్థలలో 2 కోట్లమందిని సభ్యులుగా చేర్చాలనీ, సహకార సంస్థలో సభ్యుడుగా చేరినవారికే సహకార సంస్థల ద్వారాకూడా, ప్రభుత్వపథకాలద్వారాకూడా రుణాలు పొందటానికి, తదితరవ్యాన్ని సహకార సంఘాలద్వారా అమ్మటానికి వీలుంటుందనీ ప్రభుత్వ ఏజన్సీల ద్వారా తచ్చే ఇతర సదుపాయాలు కూడా సభ్యులకే లభించాలనీ పక్కా గ్రామ సిఫారసుచేసింది. ఈనిఫారసు ప్రకారం, రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుఘట్టానికి, వ్యవసాయ భర్పుల నిమిత్తం ఏడాదికి 400 కోట్ల రూపాయలను సహకార సంస్థల ద్వారా ఋణాలు ఇవ్వవచ్చునని సూచించింది. ప్రజల నిత్యవినియోగపు వస్తువులను ఈ సహకార సంస్థలద్వారా సరఫరా చేయాలనీ, రైతుల పంటల క్రయ విక్రయాలను కూడా వీటిద్వారా జరపాలని కూడా సూచించింది.

ఈ సిఫారసులే గనుక పూర్తిగానూ, సరిగానూ అమలు జరిగితే, రైతు సంఘాలు ఏనాటినుండో దళారీ వ్యాపారం రద్దుచేయాలనికోరినకోర్కెలు కొంతవరకూ సాధింపబడగలవు. కాబట్టి ఈ సేవాసహకార సంఘాలను ఏర్పరచటంలోనూ, వాటిని పెంపొందించటంలోనూ రైతుసంఘ కార్యకర్తలందరూ మిక్కిలి ఆసక్తినీ, చొరవనూ తీసుకోవాలని ఈ సమావేశం కోరుతూ ఉంది.

ప్రభుత్వ జోక్యం

అయితే ప్రభుత్వమూ, పాలకవర్గ పార్టీ ఈనాడు సహకార సంస్థలయెడ చూపుతున్న వైఖరి చాలా ప్రమాదకరంగా వుంటున్నది. రాజకీయాధికారులనూ, ముఖ్యంగా ముఖ్యమంత్రులనూ, ప్రజాప్రతినిధులనూ ఉపయోగిస్తూ వీటి అభివృద్ధిని, అరికట్టుతున్నది. చిగ్రహాను, శ్రీకాకుళంజిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ల బోర్డును రద్దుచేయటం, అనేక మార్కెటింగ్ సొసైటీలకు కొత్త ఎన్నికలు జరపకుండా డైరెక్టర్లను నామినేటుచేస్తూ వుండటం, మంగళాపురం, మందపల్లి నొల్లపూడి, పాయిపేట మొదలగు గ్రామాలలో విశాల సహకార సంఘాలను, గ్రామీణ బ్యాంకులనూ రిజిస్టరు చేయకుండా కాలయాపన చేస్తూ రావటం, తన అనుయాయులచేతులలో వున్న చేనేతసహకారసంఘాలు, లాండు బాంకు సైడీమేడ్ సహకార సంఘాలచుట్టూ కాపుకాస్తున్నా, మాట్లాడకుండా వూరుకొనటం, స్టేటు అడ్వయిజరీ కమిటీ నియామకం, యితరవామపక్షాలవారైన ఈ విషయాన్నే రుజువుచేస్తున్నవి. పాలకవర్గ పార్టీయొక్క ఈవైఖరివల్ల, మొత్తం సహకారోద్యమమే కలవికైపోతూ, మొత్తం ప్రజానీకాన్ని కంగారు పరిచేయగల సహకార సంస్థలు కొలదిమంది స్వార్థపరులకూ, వీరి అనుచరులకూ మాత్రమే ఉపయోగపడుతున్నవి.

చట్టాన్ని మార్చాలి

ఈనాటి సహకార సంస్థల నిర్మాణ పద్ధతికూడా సహకార ఉద్యమవ్యాప్తికి ఆటంకకరంగా పరిణమించింది.

ఒక సంఘము ఏర్పడిన ప్రాంతములో ఆ సంఘము అనుమతించనిదే మరొకసంఘము ఏర్పరచడానికి వీలు లేకపోవడం, సంఘపాలకవర్గం అనుమతిస్తేనే కొత్తసభ్యులు చేర్చుకోబడతారనే నిబంధన వుండటంవల్ల, ఒకవ్యక్తి లేక ముఠాస్వార్థానంతో కచ్చిన సంఘం, అవ్యక్తిలేక ముఠా గుత్తాధిపత్యంలోనే వుండిపోవటానికి దారి తీస్తున్నది. కనుక సంఘాలు అవసరమైతే ప్రాంతసంబంధంగా వుండటంకన్నా, సభ్యుల వృత్తిభారంపెంచి, వారి చొరవను, పని నిర్వహణనూ ఆటంకపరుస్తున్నది. స్థిరాస్తి హామీలేకుండాను, జామీనుదార్లు లేకుండానూ కనీయ పనిచేస్తూ రావటం, తన అనుయాయులచేతులలో వున్న చేనేతసహకారసంఘాలు, లాండు బాంకు సైడీమేడ్ సహకార సంఘాలచుట్టూ కాపుకాస్తున్నా, మాట్లాడకుండా వూరుకొనటం, స్టేటు అడ్వయిజరీ కమిటీ నియామకం, యితరవామపక్షాలవారైన ఈ విషయాన్నే రుజువుచేస్తున్నవి. పాలకవర్గ పార్టీయొక్క ఈవైఖరివల్ల, మొత్తం సహకారోద్యమమే కలవికైపోతూ, మొత్తం ప్రజానీకాన్ని కంగారు పరిచేయగల సహకార సంస్థలు కొలదిమంది స్వార్థపరులకూ, వీరి అనుచరులకూ మాత్రమే ఉపయోగపడుతున్నవి.

చట్టాన్ని మార్చాలి

ఈనాటి సహకార సంస్థల నిర్మాణ పద్ధతికూడా సహకార ఉద్యమవ్యాప్తికి ఆటంకకరంగా పరిణమించింది.

ఒక సంఘము ఏర్పడిన ప్రాంతములో ఆ సంఘము అనుమతించనిదే మరొకసంఘము ఏర్పరచడానికి వీలు లేకపోవడం, సంఘపాలకవర్గం అనుమతిస్తేనే కొత్తసభ్యులు చేర్చుకోబడతారనే నిబంధన వుండటంవల్ల, ఒకవ్యక్తి లేక ముఠాస్వార్థానంతో కచ్చిన సంఘం, అవ్యక్తిలేక ముఠా గుత్తాధిపత్యంలోనే వుండిపోవటానికి దారి తీస్తున్నది. కనుక సంఘాలు అవసరమితి

గుంటూరులో అంజుమన్ సమితి

గుంటూరు, ఏప్రిల్ 12

రంజాన్ పండుగ సందర్భంలో స్థానిక ముస్లింల శ్రీకపర్తి నాగయ్య (గుంటూరు మున్సిపల్ వైస్ చైర్మెన్)గారి అధ్యక్షతను ప్రధాన సమావేశం జరిపారు. గుంటూరు పట్టణ ముస్లిం ప్రజల సాంఘిక, ఆర్థిక విద్యాభివృద్ధినిగురించి పాటుపడవలసిన అవసరమును గురించి మాట్లాడించుచు, అంజుమన్ కమిటీపండ్ వాటిని సాధించుటకు కృషి చేయగలదని ఆశించుచున్నామని శ్రీ నాగయ్యగారన్నారు.

ఈ క్రింది వారిని అంజుమన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా యం. ఏ. జీలాని, ఉపాధ్యక్షులుగా యం. ఏ. కాసిం, యం. కాజా గాడ్లు, కార్యదర్శిగా యం. ఎస్. అలి, మరి 17 మందితో కార్యనిర్వాహకవర్గము ఏర్పడినది.

ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

ఆఫ్గనిస్థాన్ స్వాతంత్ర్య పోరాటమును బలిష్టంగా.

ఆహార ధాన్యాదుల ధరలు విపరీతముగా పెరిగినందున వాటిని తగ్గించాలి.

గుంటూరు మున్సిపల్ లైబ్రరీలో ఉర్దూ పుస్తకములు ఏర్పాటు చేయాలి.

జీతాన్ టరుపై యం. పి. లైటు నీళ్ళను పెయింటును చేయాలి.

ముస్లిం గోరీలలో కబరస్థాన్‌లో లైటింగు, నీటి కుళాయిలు ఏర్పాటు చేయుటకు, గోరీలకు గుంటలు త్రవ్వుటకు, మున్సిపాలిటీవారు తీర్మానములపై ఇర్గదునాక్షను (ముస్లిములను) ఏర్పాటు చేయాలి.

గత శాలలను సంవత్సరములుండి పేరుకానిపోయిన పన్నులు కట్టలేని పేదప్రజలను మున్సిపల్ అధికారులు నానాబాధలు పెట్టుచున్నారు. అటువంటివారి యింటిపన్నులను మున్సిపల్ కమిషనరుగారు ఆలోచించి రద్దు చేయాలి.

గుంటూరు 28 వ వార్డులో పుర్దూ మునిసిపల్ పాఠశాల ఏర్పరచాలి.

బాపట్లతాలూకారైతుసంఘం

బాపట్ల, ఏప్రిల్ 16

బాపట్ల తాలూకా రైతు ప్రతినిధుల సమావేశంలో శ్రీ నరహరిశెట్టి వెంకటస్వామిగారు అధ్యక్షులుగా, శ్రీ బండి వెంకటేశ్వర్లుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ మూపం రామారావుగారు కార్యదర్శిగా 25 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సోషలిస్టు లక్ష్యానికి అనుగుణంగా లేవు

అనంతరామన్ కమిటీ సూచనలపై రైతుసంఘ ప్రతినిధుల తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 17

భూమి శిస్తు విధాన సంస్కరణకు అనంతరామన్ కమిటీ చేసిన సూచనలు ప్రభుత్వం స్వీకరించుకున్న సోషలిస్టు సమాజలక్ష్యానికి ఏమాత్రం అనుగుణంగా లేవని ఇటీవల ఇక్కడ సమావేశమైన ప్రకాశం రైతుసంఘ ప్రతినిధుల సమావేశం తీర్మానించింది.

ఆ తీర్మానంలో వారిలా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లో నేడున్న భూమి శిస్తువిధానాన్ని సంస్కరించడానికిగాను అనంతరామన్ కమిటీ చేసిన సూచనలు ప్రకాశం రైతు సంఘ ప్రతినిధుల సమావేశం పరిశీలించింది.

సోషలిస్టు సమాజ నిర్మాణమే మన లక్ష్యమని ప్రణాళికలో చెప్పబడింది. మనపన్నుల విధానంకూడ ఈలక్ష్యానికనుగుణంగానే పుండాలని, ఆర్థిక వ్యత్యాసాలు తగ్గించడం మన పన్నుల విధానంలో ఒక ముఖ్యసూత్రమని కూడ, రెండవ ప్రణాళికలో చెప్పబడింది. ఈ లక్ష్యాన్ని అభివృద్ధి కాముక శక్తులన్నీ ఆహ్వానించాయి. పన్ను చెల్లించగల శాసనాలను బట్టి గాని, రైతుకూలి వారిగా, ప్రతిపాదిమీద ఒక విధంగా విధించబడుతున్న నేటి మన భూమిశిస్తు విధానం అశాస్త్రీయమైనదని అభిప్రాయపడుతున్నదని ఆర్థిక శాస్త్రవేత్తలంతా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పారిశ్రామ్యశాసనాల శాలంలో ప్రజలు పెట్టిన ఈ విధానము మారి శాస్త్రీయమైనట్టి, సోషలిస్టు లక్ష్యాన్ని కనుగుణంగా పున్నట్టి, భూమిశిస్తు విధానం అమలులోకి రావాలని రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. అనంతరామన్ కమిటీ సూచనలు నేడు మార్చబడిన సామాజిక లక్ష్యానికి ఆర్థిక సూత్రాలకు ఏమాత్రం అనుగుణ్యంగా లేవు. నేటి భూమిశిస్తు విధానం స్థానే సరి ప్రత్యామ్నాయ విధానం అవలంబించడానికి వీలుగా పుండాలని, తన కమిటీ చేసిన సూచనలు, పాతచట్టపు పరిధిలోనే వున్నాయని ఈ సమావేశం అభిప్రాయపడుతోంది.

వ్యాపార పంటలపై పన్ను

వ్యాపారపంటలపై విధించిన ప్రత్యేకపన్నును రద్దుచేసి, ఆయా వ్యవసాయ పంటలపై కొనుగోలు పన్ను విధించాలని అనంతరామన్ కమిటీ సూచించింది. కొనుగోలు పన్నుకూడ పరోక్షంగా రైతాంగంపైనే పడుతోంది. ఏమైనప్పటికీ వెనుకటివలాగానే విధించాలనే పన్ను ప్రత్యేక పన్నుమాత్రం పోవాలని ఈ సమావేశం అభిప్రాయపడుతున్నది.

అభివృద్ధిపన్ను

గ్రామీణ ప్రాంతాలలో నిర్మించబడుతున్న నీటి వనరుల క్రింద పారిపాటిని అభివృద్ధి చేసి పన్నులు, గ్రామీణ ప్రాంతాలలో భూమిపై అభివృద్ధిపన్ను వసూలుకు రాష్ట్రప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. దేవిప్రకారం కొన్ని నీటివనరులక్రింద ఈ పన్ను వసూలు చేయబడుతున్నదికూడ గ్రామీణ ప్రాంతాల నిర్మాణానికి పెట్టుబడి సొమ్ము, దానిపైన ఆధ్యేవర్గ, మామూలు నిర్వహణ ఖర్చులకు పరిపడ సొమ్ము, ఆ నీటివనరుల క్రింద సాగులోకివచ్చే భూములపై విధించబడుతున్న నీటి తీరువా ద్వారా, ప్రభుత్వానికివచ్చే సందర్భాలలో కూడ, అభివృద్ధి పన్నును అదనంగా విధించడం జరిగినదని ఈ సమావేశం అభిప్రాయపడుతున్నది. 20 ఏళ్ళలో నీటితీరువాద్వారా వచ్చే సొమ్మను లెక్కగట్టి, అంతకుమించిన భాగం పెట్టుబడి, కట్టడపైన ఎంతఖర్చు చేయబడి వుంటుందో, దానికి సరిపడ్డ మొత్తాన్నే అభివృద్ధిపన్నుగా విధించాలని, అట్టి సందర్భాలలోకూడ 5 రూపాయలకుపు భూమిపరిమాణం కుటుంబాలపై ఈ పన్ను విధించరాదని, భూమి ఉన్నవారిలోకి వచ్చిన ఆకస్మిక సంపత్సరమునుండి, ఈ పన్ను వసూలుకు పూనుకోవాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతోంది.

శిస్తు రెమిషన్ నిబంధనలు

రెమిషన్ నిబంధనలు మరింత ఉదారంగా వుండేట్లు మార్చివేయాలని, పెట్టుపంటల విషయంలో అతివృష్టి, అనావృష్టికల్ల, వరదలవల్ల 50 వరపుమైళ్ళ భూభాగంలో పంటలు నష్టపోయినప్పుడే రెమిషన్ యివ్వబడుతుందనే నిబంధనను మార్చివేసి, ఏ ఒక్క పంటయందు యేకరానికి తగ్గని నష్టంలో పంట నష్టమైనా రెమిషన్ పద్ధతిలోనికి కలిగించాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతోంది.

అనంతరామన్ కమిటీ సూచనలను చట్టరూపంలో తీసుకువచ్చేముందు ప్రజాభిప్రాయాన్ని తీసుకొని, తదనుగుణంగా చట్టాన్ని రూపొందించాలని, భూముల తరగతులు, నీటివనరుల తరగతులు నిర్ణయించేటప్పుడు; రైతు సంఘాలప్రతినిధులతో సంప్రదించాలని, రైతులు, వ్యవసాయదారులపై పన్ను అనులలోకి వచ్చేలోగా 10 రూపాయలలోపు శిస్తుకట్టే పట్టాదార్లపై శిస్తు మాఫీ చేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతోంది.

నేటి భూమిశిస్తు విధానానికి మారుగా అభివృద్ధికర పన్ను విధానం కోసం అన్ని రాజకీయపక్షాలు ప్రజా సంస్థలు పాటుపడాలని ఈసమావేశం విజ్ఞప్తి చేస్తోంది.

అనంతరామన్ కమిటీ సూచనలను రకరకాల ప్రాంతాలలోని అనుభవం దృష్ట్యా చర్చించి తన కమిటీ సూచనల పల్ల వచ్చే మార్పులు ఎలావుంటాయో రైతులకు వివరించి, అభివృద్ధికర పన్ను విధానంకోసం, వారందరినీ సమీకరించడానికి జిల్లా, తాలూకా సంఘాలు పూనుకోవాలని ఈ సమావేశం తీర్మానిస్తోంది.

కాకినాడ

కాట్యాయనీ పరిషత్ గౌరవప్రధాన కార్యదర్శియైన శ్రీ రమణశ్రీగారి అధ్యక్షతక్రింద కాకినాడలోని పరిషత్ కార్యాలయంలో ఉగాదిరోజు పరిషత్ సాధారణ సమావేశం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాట్య, కాట్యాయనీ విశ్వకళా సాహిత్య పరిషత్తు అను పేరుతో కాకినాడలో కేంద్ర కార్యాలయమును, హైదరాబాదు నందు ఉపకార్యస్థానమును నెలకొల్పి మొత్తం ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతం నుండలి తెలుగువారి సంపూర్ణ ప్రాతినిధ్యంతో పరిషత్తును విస్తరించాలని తీర్మానించారు.

నెల్లూరు కాలేజి విద్యార్థుల జీతాలు కలెక్టరు తీర్పు

నెల్లూరు, ఏప్రిల్ 17

నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు ఇటీవల కాలేజి కమిటీ వారు పెంచించిన జీతాలు రద్దు చేయాలంటూ గత అక్టోబరు నెలలో 25 దినములు సమ్మె చేయడం, తుదకు యీ వివాదం జిల్లాకలెక్టరు తీర్పుకు వదలివేయబడడం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే. ఈవిషయంలో నెల్లూరు జిల్లాకలెక్టరు తమతీర్పు ప్రకటించారు.

ఆ తీర్పులో కాలేజి కమిటీవారు 1957-'58 సంవత్సరంలో వసూలు చేస్తున్న జీతాలు మాత్రమే వసూలు చేయాలనీ, అయితే రెండవటి తరగతికు మాత్రం పదిరూపాయలకు అదనం వసూలు చేయవచ్చునీ, యీ పద్ధతి 1958-59, 1959-60 వరకు అమలు జరగాలనీ చెప్పారు. ఇటీవల నిర్మించిన కొత్త భవనాలకు కాలేజి కమిటీవారు చాలా డబ్బు ఖర్చు చేశారనీ, అయితే యీ డబ్బు భర్తీ చేయుటకు విద్యార్థులనుండి హెచ్చు జీతాలు వసూలు చేయడంపై కాక యితర మార్గాలు అనుసరించవలసిందనీ, కాగా యింతడబ్బు ఖర్చు చేయుటకు అసలు కాలేజి కమిటీవారు ముందు ఆలోచించనిదీ లేనిదీ తెలియటంలేదని అన్నారు. గత పదేండ్ల నుండి ఎన్నికి జరగకుండా వుండిన కాలేజి కమిటీకి భవిష్యత్తు ఎన్నిక జరిపించడం అవసరమని కూడ ఆయన తమ తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ తీర్పు కాలేజికమిటీ వారి నిరంకుశ విధానాలకు పరిష్కారమని యిక్కడ ప్రజల అభిప్రాయపడుతున్నారు.

సభలు, సమావేశాలు

రేపల్లె తాలూకా వ్యవసాయ కార్మికసంఘ సమావేశం

రేపల్లె, ఏప్రిల్ 16

రేపల్లె తాలూకా వ్యవసాయకార్మిక సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 10 వ తేదీన జరిగింది.

తాలూకా పలుప్రాంతాల్లో మూడు నేల సర్వేక్షణం చేపించి, రు. 1700 లు డబ్బు వసూలు చేశారు.

తాలూకా మహాసభ మే రెండవ వారం లోపుగా జరపాలనీ, అందుకు తాలూకాలో ఐదు నేల సర్వేక్షణం చేపించాలని నిర్ణయించారు.

♦ ♦ ♦

విజయవాడ తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ ఏప్రిల్ 25, 26 తేదీలలో పల్లాపు కివాయ పల్లాపుపాలెం గ్రామంలో జరుగుతుంది. ప్రతినిధులందరు 25 వ తేదీ పగలు 2 గంటలకు చేరుకోవాలి. తాలూకా సంఘ కార్యవర్గ సభ్యులు 24 వ తేదీ రాత్రికి రావాలి.

♦ ♦ ♦

వస్సారావుపేట తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం యీనెల 28వ తేదీ ఉదయం 10 గంటల నుండి చిలకలూరిపేటలో జరుగుతుంది.

* * *

ఏప్రిల్ 25 నుండి 30 వరకు జరగనున్న నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి, కార్యవర్గ సమావేశాలు అనివార్యకారణాలవల్ల వాయిదాపడినవి. సమావేశాలు యీ క్రింది తేదీలలో జరుగుతాయి.

జిల్లా కార్యవర్గ సమావేశం మే 5 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి జరుగుతుంది. జిల్లా కమిటి సమావేశం, 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి 10 వ తేదీ సాయంత్రంవరకు జరుగుతుంది. ఈ సమావేశాలు కోడూరు తాలూకా కలుమంచిలో జరుగుతాయి.

శ్రీకాకుళంజిల్లా బర్లిగ్రామంలో 1,100 ఇళ్లు దగ్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 18

శ్రీకాకుళంజిల్లా బర్లి గ్రామంలో ఈనెల 14 వ తేదీన నిప్పంటుకొని సుమారు 1100 పాకలు, 50 పశువుల కొట్టాలు పూర్తిగా కాలిపోయాయి.

గుణుపూరు అమ్మన్న అను స్త్రీ మంటలకు ఆహుతైంది. ఆమెను రక్షించాలని ప్రజలు ఎంత ప్రయత్నించినా ఫలం లేక పోయింది.

అప్పాపురంప్రాంతంలో నీటి ఎద్దడి

తేపల్లె, ఏప్రిల్ 18

రేపల్లె తాలూకా అప్పాపురం ప్రాంతంలో శివరాత్రి సందర్భంలో జాలరులు మరమ్మత్తులో వుండడంవలన మరమ్మత్తులయిన వెంటనే కాలవలు వేసి కాలువలకు నీళ్ళువదలమనారని ప్రజలు ఆశించారు. నేటికీ అలా జరగలేదు. ఫలితంగా 17 గ్రామాలకు చెందిన 20 చెరువుల పూర్తిగ ఎండిపోయాయి. ప్రజలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు పనులు పోగొట్టుకొని కాలిక్యతో మూడు, నాలుగుమైళ్ళు నడిచి పోయి దూరప్రాంతాల్లో నీళ్ళుతెచ్చుకోవలసి వస్తున్నది. ఇప్పటికే రెండు బిందెల పశువులు నీటికరువుతో నష్టపోయాయి.

వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

గుంటూరుజిల్లాలో 30 వేలు చేర్పించాలని నిర్ణయం

గుంటూరు, ఏప్రిల్ 16

గుంటూరు జిల్లాలో వ్యవసాయ కార్మికసంఘంలో మే 20వ తేదీలోగా 30 వేలమందిని సభ్యులుగా చేర్పించడం పూర్తి చేయాలని, తరువాతనే అన్ని తాలూకా మహాసభలు జరపాలని జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశం ఏప్రిల్ 14 వ అధ్యక్షులు శ్రీ కనుపర్తి మూలకొండయ్యగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ తుమపాళ్ళ గోవిందయ్యగారు పాల్గొన్నారు.

బంజరు జి. ఓ. అమలును గురించి వివరించే నిమిత్తం జిల్లాకలెక్టరు వద్దకు రాయబారం పోయేటానికి 9 మందిగల కమిటీని ఎన్నుకున్నారు.

పాలేర్ల సమస్యపై నిర్దిష్టంగా కోర్కెలను రూపొందించి, ఆందోళనకు సహాయపడటానికి కరపత్రాలు తీసుకురావాలని, ముఖ్య కేంద్రాలలో కేంద్రీకరించి కృషి చేయాలని నిర్ణయించారు.

ఏప్రిల్ నెలాఖరుకు గ్రామసంఘాలను ఏర్పరచి తాలూకా మహాసభలు జరపాలని నిర్ణయించారు. ప్రస్తుతం 74 గ్రామాలలో 10,725 సభ్యత్వం చేర్పించారు.

200 మంది సాధారణ సభ్యులకు ఒక ప్రతినిధి చొప్పున జిల్లామహాసభను రాష్ట్రమహాసభకు ముందే జరపటానికి నిర్ణయించారు.

సంఘనిధి లోగడ సమావేశంలో రు. 3,700 లు వసూలు చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. ఇప్పటికి రు. 1328 లు వాగ్దానాలు, రు. 768 లు వసూలు చేశారు. మిగిలిన దానిని తాలూకా మహాసభల సందర్భంలో పూర్తిచేయాలని నిర్ణయించారు.

కంకటపాలెం

కంకటపాలెం గ్రామంలో మార్చి 21-వ తారీఖున శ్రీ సీతారామాంజనేయ విశాల సహకార పరపతి సంఘం స్థాపించటం జరిగింది.

సభకు శ్రీ కల్లమోరు సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రారుగారు పబ్లిసిటీకల్ల కారణాలు వివరించారు. అనంతరం సంఘబలపరకు అధ్యక్షులుగా శ్రీ కల్లమోరు సూర్యనారాయణగారిని, ఉపాధ్యక్షులుగా తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి అయిన శ్రీ దొప్పలపూడి సుబ్బారావుగారిని, మరి 9 మందిని డైరెక్టర్లుగా ఎన్నుకొన్నారు.

లేఖలు

అధికధరల సమస్య

మహాశయా!

ఆహార వస్తువులన్నిటి ధరలు ఈనాడు ఆకాశాన్ని కంటుతున్నాయి. ఆరోజు కాకోజు పెరిగిపోతడమేగాని, ఈ ధరలు తగ్గేసూచనలు యింతలో ఎంతమాత్రము కనిపించడంలేదు. పోనీ, ఏ పచ్చిపులుసు మెరుకులో తిని కాలం గడుపుదాంమంటే చింతపండు ధర పి 3 15 రు. 1-4-0 నుండి 1-8-0లు అయింది. ఇంత విపరీతంగా ఆహార వస్తువులధరలు పెరిగినందువల్లలక్షాధికారులు, శిక్షాధికారులు తప్ప, మిగిలిన ప్రజాసమూహమంతా తమతరపు కుటుంబ పోషణ జరుపుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. అంధ్రదేశాలు లో లేనంతా పెరిగి పోయిన యీ అధిక ధరలు మహాపాయకరంగా కూలీ చూడవట్టు ప్రవర్తిస్తున్నారు. ఆహార వస్తువుల అనగా దరలల్ల ప్రాణాలకంటకమైన దుర్భరజీవితాన్ని పేద ప్రజలు మరణాంత శాలం గడపాలో తెలియడం లేదు. కేరళనిండా ప్రాజెక్టులు, బ్లాక్ డెవలప్‌మెంట్లు, పోలీస్ కాల్పేర్లు యింకా ఎన్నెన్నో! కాని ప్రజలకు కడుపునిండా తిండి దొరకని పరిస్థితి లోనే కాలం గడుస్తోంది.

ఆహారవస్తువుల ధరలు సాధ్యమైనంతవరకు అందుబాటు అయితేనే పుంటే పరిస్థితి రప్పించడం ప్రభుత్వానికి కరీంపథ్యం. ఇది విస్మరించి మరుగు పరస్తూ, మన దేశం, అభివృద్ధి పొందుతున్నదనే ప్రగల్భాలను పల్లించడం మహాపాపం. ఆహార వస్తువుల ధరలు తగ్గేటట్లు కృషి చెయ్యమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

పెన్నపెల్లి సుబ్బారావు,
నిడదవోలు.

స్కూలు ఫైనలు పరీక్షలు

మహాశయా!

స్కూలు ఫైనలు పరీక్షలు దినమునకు రెండు చొప్పున ఉదయము 10 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు జరపబడుతున్నవి. మధ్యాహ్నము ఒక గంట మాత్రం విశ్రాంతి యుండును. ఈ విధముగా దినమునకు రెండు పరీక్షలు చొప్పున జరుగుట వలన విద్యార్థులకు గాని, వాచర్లకు గాని, పరీక్షలు జరిపించుచున్న అధికారులకుగాని కష్టంగా ఉంటున్నది. దినమునకు ఎనిమిది గంటల కాలం ప్రాయదమంటే విద్యార్థులకు చాలకష్టమైనదే. చిరాకుగాను ఉంటున్నది.

యూనివర్సిటీపరీక్షలు చాలవట్టుకు దినమునకు ఒక పరీక్ష చొప్పునే జరుపబడుచున్నది. అలాగే స్కూలుఫైనల్ పరీక్షలుకూడా దినమునకు ఒకే పరీక్ష చొప్పున ఉదయము 8 గంటలనుండి 11 గంటల వరకు జరుపబడిన యెడల మంచి అభివృద్ధిలో నుండును. విద్యాధికులు ఈ ఏర్పాటు చేయుదురని నిందగా నా విజ్ఞప్తి.

ఇట్లు
శ్రీ వి. వి. ఆర్. విజయనగరం.

పాడిపేటలైబ్రరీగ్రాంటు

మా గ్రామమునందు 1949 లో గ్రామ సంఘ పుస్తక భాండాగారము స్థాపింపబడింది. ఇది బోర్డు ఎలిమెంటరీ పాఠశాలలో పెలకొల్పబడియుండెను. ప్రతి సంవత్సరమును ప్రభుత్వంవారు గ్రాంటు యిస్తూ వుండిరి. పుస్తక భాండాగారము పాఠశాలలో యుండుటచే ప్రజలకు పుస్తకములు యిచ్చి పుచ్చుకొనుటకు అసౌకర్యముగా యుండినందున 1958 సెప్టెంబరు మాసములో ఈ పుస్తకభాండాగారము కార్యదర్శిగా ఛార్జీ పుచ్చుకొని పాఠశాల ఎదుటగల మా ప్రత్యేక గృహమునందు వుంచాను.

మా గ్రామ కాంగ్రెసు నాయకులైన శ్రీ తోళ్ల సిద్ధారెడ్డి చిత్తూరు జిల్లా స్పెషల్ డి. ఇ. ఓ శ్రీ మోహన రావురెడ్డి తోడ్పాటు కారణమువల్ల ఎలాగైన శాఖద్దనుండి ఈ లైబ్రరిని తీసివేయించాలని యత్నించాను. అది తెలిసి గ్రామస్థులు పాలక్ష వుండడమే సౌకర్యముగానున్న దని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ యిన్స్ట్రక్షన్స్‌వారికి అర్జీ పెట్టుకొన్నారు. ఇది లాభములేదని ఈ ప్రయత్నాన్ని మానుకొన్నారు.

1958-59 సంవత్సరమునకు యివ్వవలసిన గ్రాంటుకుగాను యాంకెంటు పంపమని చంద్రగిరి రేంజి ఇన్‌స్పెక్టరుగారు తాఖీదుపంపినారు. అందుకుయాంకెంటు పంపినాను. పదవ పుస్తకముల జాబితాను అంకీకరించినట్లుగా డి. ఇ. ఓ. గారు చంద్రగిరిరేంజి యిన్‌స్పెక్టరు ద్వారా తాఖీదు పంపినారు. కాని యింతవరకు గ్రాంటు రాలేదు.

అన్ని లైబ్రరీలకు గ్రాంటు వచ్చినదనిన్నీ తోళ్ల సిద్ధారెడ్డిగారి సౌజన్యమువల్ల స్పెషల్ డి. ఇ. ఓ. గారు మా గ్రామమునకు రావలసిన గ్రాంటు రాకుండా చేశారని తెలియ చున్నది.

ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ యిన్స్ట్రక్షన్స్‌వారు తగినచర్యతీసుకొని 1958-59 సంవత్సరమునకు మా గ్రామ లైబ్రరీ యివ్వవలసిన గ్రాంటును యిప్పించుతారని ఆశించుతున్నాను.

యస్. గణేశన్,
కార్యదర్శి, గ్రామసంఘం లైబ్రరీ,
పాడిపేట, చిత్తూరుజిల్లా.

అగ్నిమాపకపథకం అలక్ష్యం

విశాఖపట్నం తాలూకా రాంపురం గ్రామం ఏప్రిల్ 6 వ తేదీ రాత్రి 2 గంటలకు అగ్ని ప్రమాదమునకు గురిఅయింది. పైలు దూరంలో యున్న పైందుర్తి టేషనుకు పెట్టి ఆంధ్రా అగ్నిమాపక దళంవారికి ఫోనుచేయగా ఛార్జీఅగునని చెప్పిరి. ఛార్జీయిచ్చుకుంటామ అర్జంటుగా రక్షణని మనల ఫోనుచేసిరి. దానికి సమాధానమే యివ్వలేదు. తమలాగనే ఈ గ్రామమునకు చేరువలోనున్న కెంగలిపురం గ్రామం ఏప్రిల్ 1 వ తేదీన అగ్నిబాధపడి అగుచుండగా ఆ రాత్రి వారుకూడా ఫోనుచేశారు. కాని వారు రాలేదు. యెవరిని ఉద్ధరించటానికి ఈ అగ్నిమాపకదళం వుందో తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎ. రవి, గాంధీనగరం.

రిక్రూటింగ్ మెయిలుకు కార్మికుల నిరసన

సుంకరి, ఏప్రిల్ 14

సుంకరి కర్మాగార సమీపాన్న సంఘం తరపున రిక్రూటింగ్ మెయిలు నిరసన దినం నిన్న యిక్కడ జరిగింది. సభకు శ్రీ పరకం గోవిందరావు అధ్యక్షత వహించారు. పట్టణంలోని వివిధ యూనియన్లు, సంఘాలు సభకు విచ్చారు. పరిశ్రమలలో రిక్రూటింగ్ మెయిలు విధానాన్ని ఖండిస్తూ గంటి రమాలాసంఘం తరపున శ్రీ లక్ష్మయ్యగారు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. ఆర్. వీరన్న, టి. పి. షెడ్ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ యం. గోవిందులు, హెచ్.ఎం. మజ్దూర్ సంఘ అధ్యక్షులు శ్రీ వినుపాక్షరెడ్డి, రాష్ట్రీయ కార్మిక సమాఖ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పరకం గోవిందరావుగారలు ఉపన్యసించారు. తదనంతరం ప్రభుత్వ రిక్రూటింగ్ మెయిలు విధానాన్ని ఖండిస్తూ తీర్మానం ఆమోదించారు.

తుంపాల ఫ్యాక్టరీ కార్మికుల తొలగింపు

అనకాపల్లి, ఏప్రిల్ 15

అనకాపల్లి దక్షిణమండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ దాడి అప్పారావుగారు ఒక ప్రకటన చేశారు.

తుంపాల పంచదార ఫ్యాక్టరీలో తొలగించిన కార్మికులను మరల పనిలో చేర్చుకోవాలని ఫ్యాక్టరీ యజమానులు, ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

విస్తరణ కార్యక్రమము క్రింద ఒక శేషపాఠశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి చే 1-5-59 నుండి 30-5-59 వరకు శ్రీకాకుళం, అమలాపురం, నరసారావుపేట కేంద్రాలలో జరుపబడును. తెలుగులో బోధించబడును. కనీసం 75% పాఠాలకు హాజరైన వారికి సర్టిఫికేట్ ఇవ్వబడును. ఆసక్తికలవారు పూర్తి వివరాలతో పై కేంద్రాల కాలేజి ప్రిన్సిపాలుకు దరఖాస్తు పంపవలెను.

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఆఫీస్.

పరిశ్రమలు, వాణిజ్యశాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిన్నతరహా పరిశ్రమలను ప్రారంభించడానికి కరంకల్, సంద్యాల (కర్నూలు జిల్లా) లలోని పారిశ్రామిక ఎస్టేట్లలో ఫ్యాక్టరీ యూనిట్లు కేటాయింపుకు దరఖాస్తులు కోరబడుతున్నవి. కరంకల్ ఎస్టేటులో [illegible] ఫ్యాక్టరీ యూనిట్లు, సంద్యాల 10 ఫ్యాక్టరీ యూనిట్లు తయారవుతున్నవి. ఇవి 1959 మే నాటికంతల కరకు పిర్దంగాకలవని ఆశించబడుతున్నవి. భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలను, కాల నిబంధనలు, దరఖాస్తు పారాలు పొందుటకు వాటికి, ఆయా శాఖల్లలోని పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టర్లనుంచిగాని లేదా దిగువ డైరెక్టరేటునుంచిగాని పొందవచ్చును. దరఖాస్తులు చేరటానికి చివరితేదీ 20-5-59.

(సం.) పరిశ్రమలు, వాణిజ్యశాఖల డైరెక్టరు, హైదరాబాదు.

రేడియో

మంగళవారం ఏప్రిల్ 21

విజయవాడ

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 వాద్యసంగీతం; 6-40 భక్తి రంజని; 7-0 తె. వార్తలు; 7-45 సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 12-30 టి.కె.వి. కవితుర్గాంబ. వీణ; 1-0 వార్తాకులకు; 1-30 లలిత సంగీతము, 1-50 తె. వా; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-45 అన్నమాచార్య కీర్తనలు; 8-30 కల్పలత-శ్రీలలితకోరిన పాటలు; 9-15 పదాలు, జావళీలు; 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము; 10-30 సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 కర్ణాటక సంగీత గోష్ఠి; 2-10 వయోలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్యబృందిని; 7-45 సి. హెచ్. రామకాశ్రు, బృందము: భక్తి సంగీతము; 8-0 శ్రోతలు కోరిన పాటలు, 9-30 హిందీ - వాణిక (హిందీ) రచన: పాటక్రిష్ణప్రేమి; 10-30 సమాప్తి

పరిశీలించి సంధ్యాంలో ప్రస్తుతభూమి శిస్తు స్థానే స్వల్పమైన లేనిక్ పన్నుకు ఒక పరిమితి మించిన వ్యవసాయదారులపై వృద్ధి క్రమ మనగతైన పన్ను విధానాన్ని ప్రవేశపెట్టడానికి పూనుకోవాలని ఈ సమావేశం కోరుతోంది.

చట్టాల సమన్వయం

ఈ కమిటీ సూచనలను గమనించి పర్యవసు ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలో ఒకేరకం భూములపై, ఒకేమాదిరి నీటివనరులక్రింద ప్రస్తుతం, విధించబడుతున్న శిస్తు శిస్తు చట్టాలలోని లోపాలు తొలగించి, ఎక్కువ మంతగా అమలులోకి వచ్చే మాట నిజమే. అలాగే ఒకే రకమైన భూమి విధానము, శిస్తు విధానము, అమలులోకి వస్తుంది. కాని ఈ కమిటీ సూచించిన చట్టాల ప్రకారం చెరువుల క్రింద కొన్ని ప్రాంతాలలో నీటి తీరువా శిస్తు తగ్గినా, ఎక్కువ ప్రాంతాలలో నీటి తీరువా శిస్తు కూడా పెరుగుతాయి. తెలంగాణా ప్రాంతములో శిస్తుపై రూపాయికి 0-8-0 చొప్పున విద్యాసెస్సు విధించబడుతుంది. మొత్తం మీద పన్నుగాని, సెస్సుగాని మూడుకోట్ల రూపాయలకు పైగానే అదనపుభారం రైతాంగంపై పడుతుందని ఈ సమావేశం అభిప్రాయపడుతున్నది. శిస్తు విధానంకోసం, చట్టాలకోసం రెండు ప్రాంతాలలోవున్న తేడాలను తొలగించి, శిస్తు విధానాన్ని రాష్ట్రమంతటా ఒకే విధంగా అమలుపరచడానికి తన తరపు ప్రాంతాలలోని అనుభవం దృష్ట్యా చర్చించి తన కమిటీ సూచనల వల్ల వచ్చే మార్పులు ఎలావుంటాయో రైతులకు వివరించి, అభివృద్ధికర పన్ను విధానంకోసం, వారందరినీ సమీకరించడానికి జిల్లా, తాలూకా సంఘాలు పూనుకోవాలని ఈ సమావేశం తీర్మానిస్తోంది.

అనంతరామన్ కమిటీ సూచనలను తన తరపు ప్రాంతాలలోని అనుభవం దృష్ట్యా చర్చించి తన కమిటీ సూచనల వల్ల వచ్చే మార్పులు ఎలావుంటాయో రైతులకు వివరించి, అభివృద్ధికర పన్ను విధానంకోసం, వారంద

దక్షిణాహారమండలం రద్దు సమస్య

కేంద్ర ప్రభుత్వం యింకా ఎట్టి నిర్ణయమూ చేయలేదని శ్రీ నంబూద్రిపాద్ వెల్లడి

తిరువనంతపురం, ఏప్రిల్ 18

దక్షిణాహారమండలం ఉండాలా లేదా అన్న విషయమై కేంద్రప్రభుత్వం యింకా ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ నేడు రాష్ట్రశాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

సరసమైన ధరలకు తగినంత బియ్యం లభించాలికి కేరళ ప్రభుత్వం కోరుతోందని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో దక్షిణాహార మండలం అప్రయోజనంగా వుందన్నారు.

ఇకే సమయంలో, దక్షిణాహార మండలాన్ని రద్దుచేస్తే తగినంత ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో కష్టాన్ని యిబ్బందులు తొలగిపోగలవని మద్రాసు, ఆంధ్ర ముఖ్యమంత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో కేరళ ప్రభుత్వం ఏకీభవించలేదని కూడ శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు.

ఈ విషయాన్ని తన జాతీయాభివృద్ధిసమితి సమావేశంలో తెలిపానని కూడా ఆయన చెప్పారు ఇక ఇప్పుడేదో ఒక నిర్ణయానికి రావలసిన పని కేంద్ర ప్రభుత్వానిదన్నారు. తృతీయ ప్రణాళికను రూపొందించే విషయమై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను జాతీయాభివృద్ధి సమావేశంలో వివరించానని కూడా ఆయన తెలిపారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్రప్రభుత్వమే నడపాలన్న విషయమై యింకా ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదనీ, ఈ పథకం యింకా కేంద్ర ప్రభుత్వ ఆలోచనలోనే వుందనీ మరో ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రి శ్రీ కె. నీ. జార్జి చెప్పారు.

కేరళ విద్యాచట్ట నిబంధనలపై విమర్శలు

ఎర్నాకుళం, ఏప్రిల్ 17

కేరళలోని అన్ని విద్యార్థిసంఘాలూ, కేరళ ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యా చట్టం లోని కొన్ని నిబంధనలను వ్యతిరేకించాయి.

ప్రభుత్వాధికారానికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనలో విద్యార్థులు పాల్గొనరాదనీ, ఉపాధ్యాయులు సమ్మెకు దిగరాదనీ, పై నిబంధనలు నిర్దేశించిన విషయం పాఠశాలకు విదితమే.

కేరళ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఆంథోనీ థామస్ నేడు చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. "రాష్ట్రంలోని విద్యార్థులకిం అంగీకరిస్తేలేరు. తమకూ విద్యావరంగానికి సంబంధించిన విషయాలలో హక్కు స్వాతంత్ర్యం, సంఘ స్వాతంత్ర్యం ఉండాలని విద్యార్థులు కోరుతున్నారు కొత్త నిబంధనలు ఈ ప్రధాన ఆశయాలకి విరుద్ధంగా వున్నాయి. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల అవసరమే లేదనే భావంతో ఇలాంటి ఆంక్షలు విధించబడ్డాయని కూడ తోస్తూవుంది."

స్వతంత్ర విద్యార్థి సంఘ కార్యదర్శి ఒక ప్రకటనచేస్తూ ఈ నిబంధనలు కేరళ విద్యార్థి లోకానికి ఒక సవాలనీ, ఈ సవాలు ఎదుర్కోవడానికి అందరూ సంసిద్ధంగా వుండాలని అన్నారు.

"ఉత్తర భారత అమృత బజార్ పత్రిక"పై అధికార్ల కేసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

"అధికారుల అనుమతి లేకుండా ఉత్తర భారత అమృతబజార్ పత్రికను ప్రారంభించి నడుపుతున్నందుకు పత్రిక ప్రచురణకర్త, సంపాదకులపైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంవారు మీరట్ జిల్లా అధికారులు కేసు నడుపుతున్నట్లు నేడు లోక్‌సభలో కేంద్ర సమాచారమంత్రి శ్రీ కేస్కార్ తెలియజేశారు.

ఈ పత్రికను జనవరి 15 న ప్రారంభించారు.

తరువాతి, తపాలా రైల్వేశాఖతో సమాలోచనలు జరిపినమీదటభారతప్రభుత్వం కూడా పత్రికపై తగుచర్య తీసుకున్నట్లు లోక్‌సభలో అత్యధిక ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

మెక్సికో విమానానికి జరిగిన ప్రమాదంలో 26 గురు మరణించారు. అందరూ మెక్సికోపౌరులే వారే.

అసిఫ్‌నగర్ ఉపఎన్నిక: పోటీనుండి యిద్దరు అభ్యర్థుల ఉపసంహరణ

హైదరాబాద్, ఏప్రిల్ 18

అసిఫ్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీకి నిలబడ్డ అయిదుగురు అభ్యర్థుల్లోనూ ఇద్దరు అభ్యర్థులు పోటీ నుండి విరమించుకున్నారు.

పోటీలో మిగిలిన ముగ్గురుఅభ్యర్థులు శ్రీయుతులు నాగునింగ్ పెర్షాద్ జైస్వాల్(కాం), నందేమూతరం రామచంద్రరావు (స్వ) ముబ్షాకిద్దీన్ (స్వ). (వి. వి.)

ఈ సంవత్సరంలో 20 గ్రామీణ పారిశ్రామిక ఎస్టేట్లు స్థాపన

భారత ప్రభుత్వ నిర్ణయం

అల్లాబాద్, ఏప్రిల్ 18

ప్రస్తుత సంవత్సరంలోనే దేశం మొత్తంమీద 20 గ్రామీణ పారిశ్రామికఎస్టేట్లను నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఒక సందర్భంలో మాట్లాడుతూ తెలియజేశారు.

పాక్-భారత సంబంధాలు

అయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 17

పాకిస్తాన్‌తో సత్సంబంధాలను పెంచుకునేందుకు భారతదేశం వాస్తవికంగా ప్రవర్తించాలని పాకిస్తాన్ సైనిక నియంత అయూబ్‌ఖాన్ హైద్రాబాద్ (సింధు) పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ మధ్య భారతదేశం పశ్చిమ దేశాలవైపు మొగ్గుతోందనీ, అది పాకిస్తాన్, భారతదేశాల సంబంధాలను పెంపొందిస్తుందికదా? అని విలేకరులడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, భారతదేశం ఏవైపుమొగ్గినా తన కేమీబాధలేదనీ, భారతదేశం, పాకిస్తాన్‌వైపు మొగ్గడమే తనకు కావాలనీ అన్నారు.

లోక్‌సభలో భారతప్రధాని నెహ్రూ ప్రకటనపై, వ్యాఖ్యానించడం ప్రయోజనకరంకాదని ఆయన చెప్పారు.

ఈ మధ్య అమెరికా, పాకిస్తాన్‌కు చేస్తున్న ఆర్థికసహాయం సత్యంగా వినియోగింప బడలేదని విమర్శలు వచ్చినప్పటికీ, తమ దేశానికి అమెరికా సహాయం లేదదని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీనుండి సికింద్రాబాద్ కౌన్సిలర్ తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 18

సికింద్రాబాదు కార్పొరేషన్ కౌన్సిలర్ శ్రీ నాగభూషణం పేరున కమ్యూనిస్టు పార్టీ సభ్యుల జాబితా నుండి నగర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తొలగించింది.

శ్రీ నాగభూషణం పార్టీ వ్యతిరేక చర్యల కొడిగట్టాడనే ఆరోపణలను గూర్చి కార్యవర్గం విచారిస్తూవుండగా, శ్రీ నాగభూషణం పార్టీకి రాజీనామా ఇచ్చారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

పశ్చిమ జర్మనీ సంఘర్ష సహాయంతో ఒక భారతీయ సంస్థ దేశంలో త్వరలోనే బాక్స్ కెమేరాలను ఉత్పత్తి చేయనున్నదని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మనుభాయిషా తెలియజేశారు.

కామరూన్స్ సమస్యపట్ల భారత ప్రభుత్వ వైఖరి

ఆశాభంగం కలిగించిందని ఆ దేశనాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఐరాసలో కామరూన్సు సమస్యపై భారతదేశ ప్రభుత్వం అవలంబించిన వైఖరి తమ స్వాతంత్ర్య పోరాటానికి భారతదేశం తోడ్పాటుఉంటుందనుకొన్న ఆఫ్రికా ప్రజలకు ఆశాభంగం కలిగించినదని కామరూన్స్ నాయకుడు అహనీ ఒసెండీ అహనీ పి. పి. ఏ. విలేకరితో అన్నారు.

అహనీ కలకత్తాలో జరిగిన ఆఫ్రికా ఆసియా మహాసభలో పాల్గొనడానికై భారతదేశం వచ్చారు. శ్రీ అహనీ కామరూన్స్ విద్య ప్రజా సమితి నాయకుల్లో ఒకరు.

ఫ్రెంచి కామరూన్సుకు స్వాతంత్ర్యం ఇచ్చేముందుగా ఐరాస పర్యవేక్షణక్రింద దేశంలో ఎన్నికలు జరగాలని కామరూన్స్ విద్య ప్రజాసమితి కోరింది. ఐరాస సమావేశంలో ఈ కోర్కెను పాశ్చాత్య దేశాలన్నీ వ్యతిరేకించాయి. భారత ప్రభుత్వం కూడా ఈ సమస్యపై పాశ్చాత్యదేశాలతో కలసి ఓటుచేసింది.

ప్రస్తుతం అబిడ్జో నాయకత్వాన కామరూన్స్‌లో ఏర్పడిన ప్రభుత్వం 60 వేల ఫ్రెంచి సైనికుల బలంతో గద్దెపైవున్న "కీలుబొమ్మ ప్రభుత్వ"మని కామరూన్స్ విద్య ప్రజాసమితి వాదం. ప్రస్తుతం కామరూన్స్‌లో 60 వేలమంది ఆఫ్రికావారు కామన్ వెల్త్ శ్యాంపుల్లో ప్రదర్శనకున్నారు. 20 వేలమంది బ్రిటిష్ కామరూన్స్‌కు వలసవెళ్ళారు.

అమెరికా, ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాలకు తమ దేశంలో సైనిక కేంద్రాలు నిర్మించుకొనే హక్కుయిస్తూ అబిడ్జో ప్రభుత్వం ఒడంబడికలు చేసుకొన్నదని అహనీ వెల్లడించారు 56 ఎన్నికల్లో నూటికి 46 మందే ఎన్నికల్లో పాల్గొన్నారని, వలస పెత్తందారులు ఈ ఎన్నికల్లో ఎన్నో అక్రమాలకు ఒడిగట్టారని అన్నారు.

ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలంటే విదేశసైన్యాలను దేశంనుండి ఉపసంహరించి, రాజకీయ ఖైదీలను విడుదలచేసి, అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పాల్గొనే స్వేచ్ఛ ఇవ్వడం అవసరమన్నారు.

ఎన్నికలు జరగాలనే కోర్కెను భారతదేశం వ్యతిరేకించడం చాలా శోచనీయం. ఈ విషయంలో భారత ప్రభుత్వ వైఖరిపట్ల తమ ఆశాభంగం తెలియజేస్తూ అనేక ఆఫ్రికా ప్రజా సంస్థలూ, దేశాలు కైరోలోని కామరూన్స్ కార్యాలయానికి లేఖలు పంపించాయని శ్రీ అహనీ అన్నారు.

"ఐరాస నిర్ణయం తప్పనీ, కామరూన్స్‌లో చారణ నిర్బంధ విధానం ప్రారంభమయింది. గత సంవత్సరం 45 వేలమంది చనిపోయారు. స్వశక్తితోనే స్వాతంత్ర్యం సంపాదించాలి ఇకముందు మేము ఆధారపడవలసివుంది. మేము నిర్విరామంగా పోరాడుతాము.

కామరూన్స్ దేశంలో సగంలోంట ఒకపాలు బ్రిటిష్‌వారి చేతిక్రిందవుంది. బ్రిటిష్ కామరూన్స్‌లో త్వరలో జరుగనున్న జనవాక్య సేకరణలో కామరూన్స్ విద్యప్రజా సమితి ప్రజలను సమీకరించి, బ్రిటిష్, ఫ్రెంచి కామరూన్ల విలీనీకరణకు ఓటు చేసేలా కృషి చేస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ కామరూన్స్‌ను నైజీరియాలో కలిపివేయాలని కుట్రచేస్తూ ఉంది.

బ్రిటిష్ కామరూన్స్‌లోకూడ కామరూన్స్ విద్యప్రజాసమితి బహిరంగంగా పనిచేసే అవకాశంలేదు. మహిళలకు ఓటింగు హక్కులేదు. బిపప్పటికీ, అక్కడిప్రజలు ఫ్రెంచికామరూన్స్‌లో తమప్రాంతం విలీనం కావాలనే కోర్కెకే జనవాక్య సేకరణలో సమర్థిస్తారని కూడ దృఢపరుచుకున్న నమ్మకం కలదు" అని శ్రీ అహనీ అన్నారు.

హైద్రాబాద్ విశేషాలు

ఎన్.జి.వోల సమస్యలపై హైద్రాబాద్ కార్పొరేషన్ చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

యన్. జి. వోల కోర్కెల పరిష్కారానికై ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని నిన్న హైద్రాబాద్ కార్పొరేషన్‌లో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ దేవరాజ్ ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయింది.

ఈ తీర్మానాన్ని కాంగ్రెసుపార్టీ వ్యతిరేకించింది. కాంగ్రెసు పార్టీ నాయకుడు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్. జి. వో. ల సమస్యను గూర్చి ఇదివరకే ఆలోచన చేస్తున్నది కనుక ఈ తీర్మానం తీసుకొనిరావలసిన అవసరమే లేదన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మనోహర్‌రాజ్ సజ్జేనా ప్రసంగిస్తూ ఇలా అన్నారు

"హైద్రాబాదులో వేలాది యన్. జి. వో. లున్నారు. మనల్ని ఎన్నుకొన్న ఓటర్లలోకూడా యన్. జి. వోలు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వారి కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తేవడం మన విధి. కాంగ్రెసు పార్టికి చెందిన కౌన్సిలర్లు, తమ పార్టీ విధానాన్ని బలపరచాలనే ఆదుర్దాలో వ్యవహరించకుండా, ప్రజా ప్రతినిధులుగా తమ బాధ్యతలను నెరవేర్చాలి" అన్నారు.

తీర్మానం వీగిపోయింది.

చౌకధాన్యం డిపోలు

హైద్రాబాదులో ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందుకల్ల వెంటనే చౌకధాన్యం డిపోలు స్థాపించాలని అధ్యక్షుడైన శ్రీ జంజారీ అప్పారావు ఒక తీర్మానం ప్రతిపాదించారు.

ఈతీర్మానాన్ని ఎజెండాలోచేర్చకుండా 8 నెలలనుంచి కాంగ్రెసుపార్టీ వాయిదావేస్తూవచ్చింది. నేడిదీర్మానం చర్చకు వచ్చింది.

తీర్మానాన్ని 14 మంది కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు. సికింద్రాబాదుకార్పొరేషన్ వారు ఇలాంటితీర్మానాన్ని చేసి ప్రభుత్వానికి పంపారనీ, కాని, దాన్ని రాష్ట్రీయవ్యవసాయ మంత్రి వ్యతిరేకించారనీ, కాబట్టి ఇలాంటి తీర్మానమే మరల ఆమోదించడంవల్ల కలిగే లాభమేమీలేదని కాంగ్రెసు వారు వాదించారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ మనోహర్‌రాజ్ సజ్జేనా మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి శాసనసభ సంవత్సరంలో చేసిన పత్రికా ప్రకటన భాగాలను చదివి వినిపించారు. కార్పొరేషన్ వారు స్థాపించే చౌకధాన్యం డిపోలకు ప్రభుత్వం బియ్యం అందిస్తుందనే హామీ తానివ్వలేననీ, కాని, మద్రాసు జిల్లాలో కార్పొరేషన్ వారు కూడ స్థాపించుకొంటే, ప్రభుత్వం అందుకు తగిన సహాయం చేస్తుందని మంత్రిగారి ప్రకటనలో ఉంది. కాబట్టి హైద్రాబాదు కార్పొరేషన్ వారు ఈవిషయంలో కృషిచేయవలసివుందని శ్రీ సజ్జేనా అన్నారు.

ఈ తీర్మానంకూడ, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడంవల్ల వీగిపోయింది.

నాగా తిరుగుబాటు దార్ల సమస్య

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

సరిహద్దుల్లో నాగా తిరుగుబాటుదార్లు మెసలటానికి వీలుకలేకుండా తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో వున్న అస్సామ్‌దేశాలలో భారత ప్రభుత్వం తగు రక్షణచర్యలను చేపట్టినట్లు కేంద్ర విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్‌సభలో ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌నుండి ఇటీవలనే వచ్చిన కొంతమంది నాగాలను అరెస్టు చేశారా అని శ్రీ ఆర్. కె. గుప్తా అడిగారు. అరెస్టుచేస్తే వారి కార్యకలాపాల్ని పాకిస్తాన్‌కు వారు వెళ్ళకుండానూ, తూర్పు పాకిస్తాన్‌కు వారు వెళ్ళకుండానూ నిరోధిస్తూ ప్రభుత్వమేమైనా చర్యలు తీసుకున్నదా అని కూడా ప్రశ్నించారు.

ఇందుకు శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ ఇటీవల తూర్పు పాకిస్తాన్‌నుండి తిరిగివస్తున్న నాగాలను భారత ప్రభుత్వం అరెస్టు చేయలేదనీ అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానం

హైద్రాబాద్‌లో "స్టార్చ్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి వివరణ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 19

ప్రభుత్వ డబ్బును పరిశ్రమల్లో పెట్టుబడిపెట్టి ఆ పరిశ్రమ మేనేజ్‌మెంటును ఇతరుల చేతుల్లో పెట్టే పద్ధతి అర్థం లేనిదనీ, అందుచేత ఇకముందు అటువంటి పద్ధతిని అవలంబించబోమనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు.

హైద్రాబాద్‌లోని పారిశ్రామిక ప్రాంతంలో 19 లక్షల వ్యయంతో నిర్మించిన స్టార్చ్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు

పరిశ్రమల్లో అత్యధికభాగం వాటాలను ప్రభుత్వంతీసుకొని మేనేజ్‌మెంటు చేయడంగాని, లేదా పూర్తిగా ప్రయివేటు మేనేజ్‌మెంటుకు వదలివేయడంగాని తమ విధానం కాదని ఆయనన్నారు. నూటికి 5, 6 వంతుల వాటాలనుతీసుకొని ప్రతి పరిశ్రమలోను కేలుబెట్టడం మంచిదికాదని అన్నారు.

ఈ విధానం ప్రకారం ఇప్పుడు తలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీలో అత్యధిక సంఖ్య వాటాలను ప్రభుత్వమేకొని మేనేజ్‌మెంటును కూడా కల్గి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం పెట్టేది ప్రజల డబ్బు గనుక అది కూడ సమర్థత బాధ్యత వహించాలని ఉంటుందనీ, అందుచేత ప్రభుత్వం డబ్బు ఒకవైపు పెట్టుబడి చేయకూ మరొకవైపు మేనేజ్‌మెంటును కరోరాలచేతుల్లో పెట్టడం ఎంతమాత్రం అర్థంలేనిదని అన్నారు.

ఉన్న పరిస్థితిని బాగుచేసుకోవడం తప్పితే ఇతరత్రా పారిశ్రమలలోకి ప్రవేశించని ప్రభుత్వానికి ఏమీ కోర్కెలేదని అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలను ప్రైవేట్ యజమానులు యథేచ్ఛగా అభివృద్ధి చేయవచ్చుననీ, ప్రభుత్వం యితర జాతీయ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటుందనీ అన్నారు. ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణంలో సహాయపడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 'ప్రాగా' యంత్రతయారీకారాల ఫ్యాక్టరీలో అభివృద్ధిదాయమీ కానరావడంలేదనీ అయితే త్వరలో పరిస్థితి బాగు చేయడానికి తగుచర్య తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. మేనేజ్‌మెంట్లు బాగున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో పరిశ్రమలు బాగుండక పోవచ్చునన్నారు.

ఈ స్టార్చ్ ఫ్యాక్టరీలో జవుళి పరిశ్రమకు, కాగితం, అందుల పరిశ్రమలకు ఉపయోగించే పిండి పదార్థాన్ని తయారు చేస్తుంది. పెన్సిలిన్ తయారు లో ఉపయోగించే ఒక రకమైన ద్రవం తయ్యి టన్నులను, 400 టన్నుల మొక్కజొన్న నూనెను, 8 వేల 700 టన్నుల మొక్కజొన్న ఇతర పదార్థాలను తయారుచేస్తుంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీకి 7 లక్షల 5 వేలను సహాయంగా ఇచ్చింది.

ఈ ఫ్యాక్టరీలో ఈ సంవత్సరం నవంబరునుండి ఏసిటిక్ ఆమ్లాన్ని కూడా తయారు చేయనున్నారు.

ఈ ఫ్యాక్టరీని నెలకొల్పిన శ్రీ కిరాజుద్దీన్ మాట్లాడుతూ, దక్షిణ భారత దేశంలో ఈ పరిశ్రమను స్థాపించడం ఇదే మొదలన్నారు.

తోళ్ల పరిశ్రమ స్థితి గతులు

విచారణసంఘ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 18

రాష్ట్రంలోని తోళ్ళు, చర్మ పరిశ్రమల స్థితిగతులను విచారించడానికి, కనీస వేతనాలను సిఫార్సుచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విచారణ కమిటీని నియమించింది.

రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ ఆర్. విరావు ఈకమిటీఅధ్యక్షులుగా ఉంటారు కరంగల్ ప్రాంతీయ ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు, విశాఖపట్నం ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు ఇందులో ప్రభుత్వ ప్రతినిధులుగా ఉంటారు.

శ్రీ పి వెంకటరావు ఎమ్.ఎల్.సి, వర్సంపేట తోళ్ల కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ సింగారం, శ్రీ టి. అంజయ్య ఎమ్. ఎల్. ఎ గార్లను కార్మిక ప్రతినిధులుగా నియమించారు.

మూడు నెలల్లో ఈకమిటీ తన నివేదికను సమర్పించాలి.

సిలిగురికిదలైలామారాక

కలకత్తా, ఏప్రిల్ 19

దలైలామా, ఆయన పరివారం ప్రయాణం చేస్తున్న ప్రత్యేక రైలు పశ్చిమబెంగాల్‌లోని సిలిగురి స్టేషనుకు నేటి ఉదయం చేరింది

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ సబ్‌కోర్టులో O S No. 138/1958 వాది లావు వెంకటేశ్వరరావు ప్రతివాదులు తోటకూర శ్రీరామకృష్ణయ్య వగయిరాలు

ఈ స్థాయిలు 1 వ ప్రతివాది తోటకూర శ్రీరామకృష్ణయ్యగారి తాలూకు కృష్ణా డి॥ విజయవాడ తాలూకాలో చేరిన పోరంకి గ్రామములోని పెద్యాలు దాఖలా ఆస్తిని ఆయన తాలూకు సదరు ఆస్తి title deeds deposit చేసి 1 to 8 ప్రతివాదులు equitable mortgez వగైరా ఎట్టి అన్యాక్రాంతములు చేయలేదని యిందు మూలముగా తెలియపర్చడమైనది. ఈ ఆస్తి ఈ నెంబరు దావాలో వాదికి Security యివ్వడమైనది. Original title deeds పోయినవి. యెవరికి అయిన ఆక్షేపణలువున్న 22-4-59 తేది 11 గంటలకు కోర్టు వారి యెదుట హాజరై ఇచ్చుకొనవచ్చును.

పెద్యాలు: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారీ యిలాకా పోరంకి గ్రామములో R. S. No 406/4 0-60 సెంట్లలో 0-20 సెంట్లు (రేకి మెరక) నివేశన స్థలము యిందులోవున్న రెండు అంతస్థుల మేడకు హద్దులు తూర్పు - ఈ నెంబరులో మిగతా భూమి. దక్షిణము- బందరురోడ్డు. పడమర - తోటకూర వెంకయ్యగారి స్థలము. ఉత్తరం - తోటకూర శేషాచలమ్మగారి స్థలము.

యం వి శివశర్మ, అడ్వకేటు, విజయవాడ, 18-4-59

మంచి సిరా అత్యంత సుఖమైనది

కేమెల్ ఇంక్

కేమలిన్ ప్రైవేట్ లి., బొంబాయి-16

CML57 2 TEL

కండరముల అన్ని నొప్పులకు వాడండి

హక్స్‌లీవారి వింటోజెనో

నరుము నొప్పి, తొంటి నొప్పి, వాతం, నాడీ జబ్బులు, గుండె జబులు వగైరాలకు రామబాణములాంటిది.

కమిస్టు లందరివద్ద దొరకును

డిస్ట్రిబ్యూటర్లు: దాదా & కో. (ఆంధ్ర) విజయవాడ—1

విడిల్‌సాయర్ అండ్ కో., (ఇండియా) ప్రైవేట్ లి. 20 అంగప్పనాయక్ వీధి, మద్రాసు—1

హక్స్‌లీ & కో (ఇండియా) బొంబాయి-1

నాణ్యత వెక్కలుగా తూకుంటే రాయపూర్ వస్తుంది

MOON STAR

SANFORIZED

పాప్లిన్లు, మెర్సిరైజుడు ప్రింటెడ్ వాయిల్సు మరియు లాన్లు

రాయపూర్ మిల్స్ లిమిటెడ్ అహమ్మదాబాద్

ప్రథమ ప్రణాళికా కాలంలో చైనా విజయాలు

పెకింగ్, ఏప్రిల్ 18

1957 లో చైనా ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయింది. 57 నాటికి కార్మికుల, ఉద్యోగులసంఖ్య 2 కోట్ల 45 లక్షల వరకూ పెరిగింది. పాత చైనా ప్రభుత్వంలో నిరుద్యోగులుగా వదిలివేయబడినవారందరికీ చోటు అయి దొరికాయి. 1952 తో పోలిస్తే సాధారణ జీతాలు నూటికి 42 వంతులు పెరిగాయి

కార్మిక భీమా, వైద్య సంక్షేమ ఖర్చులకుగాను ప్రభుత్వం ప్రణాళికా కాలంలో 1080 కోట్ల యువాన్‌లను ఖర్చు పెట్టింది.

ప్రభుత్వ ఖర్చులతో 9 కోట్ల 45 లక్షల 40 వేల చదరపుమీటర్ల స్థలంలో ఇండ్లుకట్టించడం జరిగింది.

రైతులసంఖ్య చైనా జనాభాలో 85 శాతం అయినప్పటికీ. వారికి భూమి 52 తో పోలిస్తే 57 లో నూటికి 80 వంతులు అదాయం పెరిగింది. 1958 లో చేసిన పన్నులనే ఉంచడం జరిగింది. రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు వారుత్పత్తిచేసిన సరకులను ప్రభుత్వం ఎక్కువ ధరలకు కొన్నది

విద్యాభివృద్ధి ఉరకలతో ముందుకు సాగింది. మొదటి ప్రణాళికా కాలంలో విశ్వవిద్యాలయాల్లోనూ, కాలేజీల్లోనూ 5 లక్షల 60 వేల మంది విద్యార్థులకు అవసరాలకు అవకాశం కల్పించింది. సెకండరీ పాఠశాలల పాఠశాలల్లో 11 లక్షల 20 వేల మంది కొత్త విద్యార్థులను చేర్చుకున్నారు. మాధ్యమిక పాఠశాలల్లో 37 లక్షల 50 వేలమంది కొత్త విద్యార్థులను చేర్చుకున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా చేర్చుకున్న విద్యార్థుల సంఖ్య పై సంఖ్యకు 10 రెట్లు.

52 లో పరిశోధనా విద్యార్థులు 20 వేలవరకూ పెరిగారు. 52 నాటి సంఖ్యకు 3 రెట్లు. శాస్త్రరంగంలోనైతే చాలా ముందంజ వేసింది. అణువిభంగా ప్రచురణలలోనూ, రేడియో ప్రసారాలలోనూ, సినిమా, నాటక రంగాల్లోనూ ఘన విజయాలు సాధించింది.

కార్మికుల ఆరోగ్య పరిస్థితులు ఎక్కువగా అభివృద్ధి చేయబడ్డాయి. క్రీడారంగం అభివృద్ధి పొందింది. ఆరోగ్యతనతులు కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందాయి. గ్రామీణ ప్రాంతాల్లో చాల ఆస్పత్రులు నెలకొల్పింది. 57 నాటికి చైనాలో ఆధునిక వైద్యులూ, దేశీయ వైద్యులూ 5 లక్షల 60 వేల మంది ఉన్నారు. ప్రణాళికా కాలంలో ఆస్పత్రుల్లో రోగుల మంచాల సంఖ్య నూటికి 73 వంతులు పెరిగాయి.

చిల్లర అమ్మకాలు నూటికి 71 వంతులు పెరిగాయి. మార్కెట్టు ధరలు స్థిరంగానే ఉన్నాయి.

ఎగుమతి - దిగుమతుల వ్యాపారం నూటికి 62 వంతులు పెరిగింది. పారిశ్రామిక, సరకుల ఎగుమతి నూటికి 28 వంతులు పెరిగింది.

తోళ్ళ కార్మికుల వేతన స్కేళ్లు పునఃపరిశీలన

ఆంధ్ర ప్రభుత్వంచే కమిటీ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 18

రాష్ట్రంలోని తోళ్ళ కార్మికుల వేతన స్కేళ్ళను పునఃపరిశీలించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవాణిజ్య, పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. రావుగారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీ తన సూచనలను మూడు నెలల్లో అందివ్వవలసిందిగా ప్రభుత్వం కోరింది.

కమిటీలో ఇంకా ఈ దిగువ అధికారులు కూడ వుంటారు. శ్రీయుతులు పి. వెంకట్రావు (ఎం. ఎల్. సి, కరంగల్ తోళ్ళ కార్మిక సంఘాధ్యక్షుడు), టి. అంజయ్య (ఏ.యు.టి.యు.సి.); మహ్మద్ హుస్సేన్ (తోళ్ళ పరిశ్రమ నిపుణుడు) గార్లు ఈ కమిటీలో అధికార సభ్యులుగా వుంటారు. (వి.వి.)

లఘు పరిశ్రమలపై అఖిలభారతసదస్సు

మే 29 న హైద్రాబాద్‌లో

హైదరాబాద్, ఏప్రిల్ 18

లఘు పరిశ్రమల కార్యాగురుల్ని గూర్చి 1959 మే 29 న హైద్రాబాద్‌లో అఖిల భారత సదస్సు ఒకటి జరుగనున్నది. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభిస్తారు పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ మనూభాయి షా చర్చల్లో పాల్గొంటారు. (వి. వి.)

అహ్మదాబాద్‌లో కనీ 24 గంటల్లోనూ రోడ్డుమీద జరిగిన ప్రమాదాలలో ఆరుగురు చనిపోయినట్లు వార్త.

బస్సు ప్రమాదంలో యువకుని దుర్మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 18

నేడు కరీంనగర్ గ్రామీణ రోడ్డు పక్కన జరిగిన బస్సు ప్రమాదంలో రాములు అను ఒక పాపు గుమాస్తా మరణించారు.

కుల్లాస్ బజారుదాటి అఫజల్‌గంజ్ వైపు వెడుతున్న ఒక ఆర్. టి. సి. బస్సుకడ్డంగా ఒక యువకుడు సైకిల్ తొక్కుకుంటూ రావడంతో, బస్సు డ్రైవరు బస్సును హఠాత